తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
1-2- ఫిబ్రవరి 2026
సంపుటి 102
సంచిక 3
వెల 5 రూ.

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna


## టన్నెల్‌కు.. పైసలెట్లా..!

**నిధుల సమీకరణపై మంత్రి ఉత్తమ్ తీవ్ర కసరత్తు**
**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పై నేతల తలోమాట**



**హైదరాబాద్, జనవరి 31 తరంగాలు:**
శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర చర్చను రేకెత్తిస్తోంది. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలు.. ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు జీవనాడిగా చెప్పుకునే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) ఎప్పటిలోగా పూర్తవుతుందనే చర్చతోపాటు.. ఈ ప్రాజెక్టు పూర్తవడానికి నిధులు ఎలా అనే ఆలోచనలు చుట్టుముడు తున్నాయి. అయితే ఎలాగైనా నిర్దేశించుకున్న గడవులోగా ఎస్ఎల్‌బీసీని పూర్తిచేసి, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో వెలుగులు తీసుకురావాలనే ఆలోచనలతో నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర

వివరాలు3లో..



## అరుదైనా జాతర మేడారం

రాత్రి 7:55 గంటలకు గద్దెలను వీడిన వనదేవతలు

వనప్రవేశం చేసిన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు

ముగిసిన మేడారం జాతర

అమ్మవార్లను దర్శించుకున్న 1.80 కోట్ల భక్తులు

**హైదరాబాద్, జనవరి 31 తరంగాలు:**
నాలుగు రోజులపాటు వనదేవతల ఆశీస్సులతో ఉప్పొంగిపోయిన మేడారం జాతర శనివారం ముగిసింది. మేడారం విడిచి వనదేవతలు తిరిగి వనం చేరారు. శనివారం రాత్రి పూజారులు సమ్మక్క తల్లిని చిలకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, పగిడిద్దరాజును పూనుగొండ్లకు, గోవిందరాజును కొండాయికి తీసుకెళ్లి వనప్రవేశం చేయించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి సైతం ఈసారి భక్తులు మేడారం వచ్చారు. కోటి ఎనభై లక్షలకు పైగా భక్తులు జాతరకు వచ్చినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.స్టాక్ మార్కెట్ కోర్సులమేడారం జాతరలో ఆర్టీసీ బస్సుల ద్వారా వచ్చిన ప్రయాణికులు తిరుగుముఖం పట్టేందుకు గంటల తరబడి నిరీక్షించారు. జాతరలో ఏర్పాటుచేసిన బస్టాండ్ భక్తులతో కిక్కిరిసిపోయింది. తాడ్వాయి, పసరా మధ్య రెండు రోజులపాటు తరచుగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో సులువుగా ఆర్టీసీ బస్సుల్లో మేడారం వచ్చి వనదేవతలను దర్శించుకుని వెళ్లే అవకాశం ఉందనుకున్న భక్తులు గంటల తరబడి నిరీక్షించారు. ఈసారి

వివరాలు2లో..

## నిర్లక్ష్యం వద్దు

**90 శాతానికి పైగా హస్తగతం చేసుకోవాలి**

గెలిచేవారికే బీ ఫామ్ ఇవ్వాలి

బీజేపీ, బీఆర్ఎస్‌లకు దీటుగా అభ్యర్థుల ఎంపిక ఉండాలి

ప్రతి డివిజన్, ప్రతి వార్డు ముఖ్యమే

రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మున్సిపోల్స్‌పై పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



3లో

## నేడే కేంద్ర బడ్జెట్

**పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**



వృద్ధి మంత్రం.. పొదుపు సూత్రం

రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయంపై దృష్టి

అభివృద్ధికి ఊతమిస్తూనే ఆర్థిక క్రమశిక్షణ

వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్న ఆర్థికమంత్రిగా రికార్డ్

**న్యూఢిల్లీ,జనవరి 31 తరంగాలు:**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం (ఫిబ్రవరి 1న)ఉదయం 11గంటలకు పార్లమెంటులో 2026--27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్‌లో వృద్ధి వేగాన్ని కొనసాగిస్తూనే, సంక్షేమ పథకాలకు, ఆర్థిక క్రమశిక్షణకు మధ్య ప్రభుత్వం సమతుల్యత పాటించనుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నా రు. ముఖ్యంగా రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం, విద్యుత్, అందుబా టు ధరల్లో గృహ నిర్మాణం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని భావిస్తున్నారు.భౌగోళిక రాజకీయ

వివరాలు6లో..

## అమెరికాలో మళ్లీ షట్‌డౌన్



2లో

స్తంభించిన ప్రభుత్వ కార్యకలాపాలు

ఫెడరల్ బడ్జెట్‌కు ఆమోదం లభించకపోవడమే కారణం

నిరసనకారుల మృతితో నిధులపై చర్చలకు ఆటంకం

షట్‌డౌన్ స్వల్పకాలమేనని అంచనా వేస్తున్న నేతలు

సెనేట్ ఆమోదించిన ప్యాకేజీపైనే అందరి దృష్టి

## కాంగోలో.. కూలిన బొగ్గు గని

**200 మంది కార్మికుల మృతి**

**కాంగో, జనవరి 31 తరంగాలు:**
కాంగోలో ఘోర ప్రమాదం జరిగింది. ఆ దేశ తూర్పు ప్రాంతంలోని రుబాయాలో ఉన్న ఒక భారీ కోల్టాన్ గని కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో సుమారు 200 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. గని వద్ద ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల

వివరాలు2లో..



## విచారణకు సహకరిస్తా

**నందినగర్‌లో నేడు అందుబాటులో ఉంటా..**
**సిట్‌కు కేసీఆర్ సమాచారం-నా హక్కుల్ని కాలరాశారు**
**చట్టాన్ని మీరు ఉల్లంఘించినా నేను గౌరవిస్తానంటూ సిట్ అధికారికి లేఖ**



**హైదరాబాద్ జనవరి 31 తరంగాలు:**
ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరవుతానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన ఇంట్లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటులో ఉంటానని.. సిట్ అధికారులు అక్కడికే వచ్చి తన వాంగ్మూలం సేకరించవచ్చని సూచించారు. ఈ మేరకు సిట్‌కు శనివారం ఆరుపేజీల సుదీర్ఘ లేఖ రాశారు. ఆ లేఖలో ఓవైపు కేసుల విచారణకు సంబంధించి పలు న్యాయస్థానాలు వెలువరించిన తీర్పులనూ ప్రస్తావిస్తూనే.. మరోవైపు తనకు నోటీసులు జారీ చేయడంలో సిట్ వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. ఈవిషయంలో సిట్.. సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘించిందని.. తన రాజ్యాంగ హక్కులను కాలరాసిందని మండిపడ్డారు. అసలు సిట్ అధికారులకు నోటీసు ఇచ్చే అధికారమే లేదని పేర్కొన్నారు. చట్టపరమైన అంశాలు ఎలా ఉన్నా సరే.. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా దర్యాప్తునకు సహకరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే వాంగ్మూలం నమోదు చేస్తామని సిట్ పట్టుబట్టినందున అక్కడే అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. మరోవైపు విచారణకు హాజరవుతానని కేసీఆర్

వివరాలు2లో..

## అంబటి' అరెస్టు

చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలతో తీవ్ర ఉద్రిక్తత

విధ్వంసానికి దిగిన టిడిపి శ్రేణులు

ఇంటిపై దాడి... కార్యాలయానికి నిప్పు

హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన రాంబాబు భార్య



2లో

## ఎకనామిక్ సూపర్‌కిక్!

**తెలంగాణ బ్రాండ్‌ను దెబ్బతీయవద్దు**
**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, జనవరి 31 తరంగాలు:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృ త్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఇం దుకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 'ఎకనామిక్ సర్వే 2025-26' నివేదిక తిరుగులేని సాక్ష్యమని, తమ ప్రభుత్వ పనితీరుకు సూపర్ కిక్ ఇస్తోందని అన్నారు. ఆర్థిక వ్యవస్థకు, పాలనలో పారదర్శకతకు నిదర్శమని, ఇది గణాంకాల పట్టిక కాదని, తెలంగాణ సర్వతోముఖాభివృద్ధిని ప్రపంచానికి చాటిచెప్పే ప్రగతి నివేదిక అని మంత్రి పేర్కొన్నారుశనివారం సచివాయలంలో మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మా ట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, పెట్టుబడులు రావడం లేదంటూ కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో 'విమర్శ' అనేది ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు అవసరని, తమ ప్రభుత్వం నిర్మాణాత్మక విమర్శలను ఎప్పుడూ స్వాగతిస్తోందన్నారపాలనలో లోటుపాట్లను ఎత్తిచూపడం ప్రతిపక్షాల బాధ్యత, విమర్శ అనేది 'వాస్తవాలకు దగ్గరగా ఉండాలని, రాజకీయ లబ్ధి కోసం ఉండొద్దని మంత్రి హితవు పలికారు. స్వార్థ రాజకీయాల కోసం 'తెలంగాణ' బ్రాండ్‌ను దెబ్బతీయవద్దన్నారు. అభి వృద్ధి అంటే

వివరాలు2లో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# అమెరికాలో మళ్లీ షట్‌డౌన్

వాషింగ్టన్, జనవరి 31: అమెరికాలో మరోసారి ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా స్తంభించాయి. 2026 సంవత్సరానికి సంబంధించిన ఫెడరల్ బడ్జెట్‌కు కాంగ్రెస్ (పార్లమెంట్) ఆమోదం లభించకపోవడంతో శనివారం నుంచి పాక్షిక షట్‌డౌన్ అమల్లోకి వచ్చింది. ఫెడరల్ నిధుల గడువు శుక్రవారం అర్ధరాత్రితో ముగియడంతో ఈ పరిస్థితి తలెత్తింది. అయితే, ఈ షట్‌డౌన్ స్వల్పకాలమేనని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని చట్టసభ సభ్యులు అంచనా వేస్తున్నారు.మిన్నియాపాలిస్లో ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ ఏజెంట్ల చేతిలో ఇద్దరు నిరసనకారులు మరణించడంపై డెమోక్రాట్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో బడ్జెట్ చర్చలు నిలిచిపోయాయి. ఈ ఘటన కారణంగా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగానికి (డీహెచ్‌ఎస్) నిధుల కేటాయింపుపై ప్రతిష్ఠంభన ఏర్పడి, షట్‌డౌన్‌కు దారితీసింది. ఒప్పందం కుదరకపోవడంతో విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం, రక్షణ వంటి పలు కీలక శాఖల్లో అత్యవసరం కాని కార్యకలాపాలు నిలిచిపోయాయిట్రంప్ పాలనలో రెండో సారిఈ షట్‌డౌన్ కొనసాగితే వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులు వేతనం లేకుండా పనిచేయాల్సి రావచ్చు లేదా వేతనం లేని సెలవుపై వెళ్లాల్సి ఉంటుంది. 'డ్రగ్ స్మగ్లర్లు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడేవారు, అక్రమ రవాణాదారులను వదిలేసి.. ట్రంప్ ప్రభుత్వం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై తమ వనరులను వృథా చేస్తోంది' అని సెనేట్ డెమోక్రాటిక్ మైనారిటీ విప్ డిక్ దర్బిన్ విమర్శించారుఇప్పటికే సెనేట్ కీలకమైన ఐదు ఫండింగ్ బిల్లులను ఆమోదించింది. డీహెచ్‌ఎస్‌పై చర్చలకు మరింత సమయం ఇచ్చేందుకు రెండు వారాల తాత్కాలిక నిధుల ప్యాకేజీని కూడా ఆమోదించింది. ఈ ఒప్పందానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు తెలిపారు. త్వరగా చర్యలు తీసుకోవాలని హౌస్‌ను కోరారు. గత శరదృతువులో నెల రోజులకు పైగా షట్‌డౌన్ జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఇది రెండో షట్‌డౌన్.

# అంబటి' అరెస్టు

గుంటూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీశాయి. చంద్రబాబునాయుడిని అసభ్యంగా దూషించారని పేర్కొంటూ వందలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుంటూరు సిద్ధార్థ నగర్‌లోని అంబటి ఇంటిపై దాడికి దిగారు. అంబటిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ చేస్తూ ఇంటిలోకి ప్రవేశించిన కొందరు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులు అంబటి ఇంటి వద్దకు చేరుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. టిడిపి శ్రేణులు పెద్దఎత్తున విధ్వంసానికి దిగాయి,పరిస్థితి అదుపుతప్పుతుండటంతో సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు భారీ భద్రత మధ్య అంబటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సమయంలోనే కొందరు అంబటి కార్యాలయానికి నిప్పు పెట్టారు. దీంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఈ పరిణామాలు జరుగుతుండగానే అంబటి రాంబాబు భార్య విజయలక్ష్మి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. 60 మంది పోలీసులు తమను నిర్బంధించారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'దుర్మార్గాలను ప్రశ్నిస్తే చంపేస్తారా..'అంటూ ఆయన ట్వీట్ చేశారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పదకొండు గంటల వరకు చోటుచేసుకున్న పరిణామాలతో గుంటూరు నగరంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి, పలు చోట్ల టిడిపి, వైసిపి శ్రేణులు పరస్పర నిరసనలకు దిగాయిఏం జరిగింది,....?తిరుమల లడ్డూ వివాదంలో వైసిపికి వ్యతిరేకంగా గోరంట్ల గ్రామం వద్ద టిడిపి వారు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని తొలగించాలని లేదా తామే తొలగిస్తామని అంబటి ప్రకటించారు. తిరుమల లడ్డూ అంశంపై టిడిపి వారు అభాసుపాలయ్యారని, పాపప్రక్షాళన జరగాలని చెబుతూ గోరంట్ల వెంకటేశ్వర ఆలయంలో పూజ చేసి వస్తుండగా, టిడిపి కార్యకర్తలు ఆయనను అడ్డుకుని దాడికి ప్రయత్నించారు. దీంతో, అంబటి తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడిన మాటలు కొన్ని టివి ఛానళ్లలో ప్రసారమయ్యాయి. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబును అసభ్య పదజాలంతో దూషించారని పేర్కొంటూ టిడిపి శ్రేణులు గుంటూరు సిద్ధార్థ నగర్‌లోని అంబటి ఇంటి వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. తొలుత కొంతమంది టిటిడి కార్యకర్తలు దాడికి ప్రయత్నించగా, వైసిపి వారు ప్రతిఘటించారు. తర్వాత టిడిపి శ్రేణులు వందలాదిగా మూకుమ్మడిగా తరలిరావడంతో అంబటి ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొందిఎంఎల్‌ఏ ఆధ్వర్యంలో.కొందరు టిడిపి కార్యకర్తలు ఆయన ఇంటిపై రాళ్లు, కోడి గుడ్లు విసిరారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో అంబటి ఇంట్లోకి ప్రవేశించి కర్రలు, రాడ్లతో విధ్వంసానికి పాల్పడ్డారు. ఇంటి అద్దాలు పగులగొట్టారు. ఇంట్లోని కారును, పూల కుండీలను, సిసి కెమెరాలను, ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. కోడిగుడ్లు విసిరారు. రాళ్లు రువ్వారు. కర్రలతో కార్లను పగులగొట్టారు. కార్యాలయంలో ఉన్న అంబటిపై దాడికి విఫలయత్నం చేశారు. కొంతమంది ఆయనపై నేరుగా దాడికి వెళ్లారు. కొందరి వైసిపి నాయకుల కార్లనూ ధ్వంసం చేశారు. ప్రతిసారీ నోరు పారేసుకోవడం అంబటికి అలవాటుగా మారిందని ఎమ్మెల్యే గల్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు టిడిపి కార్పొరేటర్లు, నగర నాయకులు అంబటి ఇంటి వద్ద జరిగిన నిరసనలో పాల్గొన్నారు. విధ్వంసం జరుగుతున్నప్పుడు పోలీసులు అక్కడే ఉన్నా ప్రేక్షకపాత్ర వహించారు. అంబటికి మద్దతుగా వచ్చిన వైసిపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపేశారు. అంబటితోపాటు వైసిపి అధినేత జగన్‌ను కూడా టిడిపి నాయకులు దూషించినా వారించలేదు. దాదాపు ఐదు గంటల పాటు టిడిపి శ్రేణుల విధ్వంస కాండ కొనసాగింది. అంబటిపై టిడిపి జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, మరికొందరి నాయకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు కూడా సూమోటోగా కేసు నమోదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్య రాత్రి 10.30 గంటలకు ఆయనను అరెస్టు చేసి ప్రత్యేక వాహనంలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తరువాత కూడా టిడిపి శ్రేణులు ఆందోళన కొనసాగింది. ఆయన ఇంటికి కొందరు టిడిపి కార్యకర్తలు నిప్పు అంటించారు. దీంతో, ఇంట్లోని ఫర్నీచర్, కిటికీ దగ్ధమయ్యాయి. పోలీసులు జోక్యం చేసుకొని మంటలను ఆర్పి వేశారు.

# అరుదైన జాతర మేడారం

మొదటి పేజీ తరువాయి

: మేడారం మహా జాతరలో భక్తకోటికి మూడు రోజులపాటు అనుగ్రహాన్ని ప్రసాదించిన వనదేవతలు మేడారం విడిచి తిరిగి వనం చేరారు. శనివారం రాత్రి పూజారులు సమ్మక్క తల్లిని చిలకలగుట్టకు, సారలమ్మ ను కన్నెపల్లికి, పగిడిద్దరాజును పూనుగొండ్లకు, గోవిందరాజులు కొండాయికి తీసుకెళ్లి వనప్రవేశం చేయించారు. రాత్రి 7:55 గంటలకు గద్దెలను వీడిన తల్లులు వన ప్రవేశం చేశారు. దీంతో ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహించిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ముగిసినట్లు పూజారులు ప్రకటించారఆర్థిక సేరెండు రోజులపాటు వనదేవతలు భక్తులకు మేడారం గద్దెల పైనుంచి అనుగ్రహం ప్రసాదించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి సైతం ఈసారి భక్తులు వనదేవతల దర్శనానికి వచ్చారు. సుమారు కోటి ఎనభై లక్షలకు పైగా భక్తులు మేడారం జాతరకు వచ్చినట్లు అధికార అధికార వర్గాలు పేర్కొన్నాయిమునుపెన్నడూ లేనివిధంగా ఈసారి మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 251 కోట్ల రూపాయలతో ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి, 150 కోట్ల రూపాయలతో మేడారం సమగ్ర అభివృద్ధి తో పాటు 101 కోట్ల రూపాయలతో గద్దెల ప్రాంగణాన్ని ఆదివాసి జీవన సంస్కృతి సంప్ర దాయాలు, సమ్మక్క సారలమ్మ వంశాన్ని, గొట్టు గోత్రాలను రాతి శిలలపై చెక్కించి మహా అద్భుత శిలాకృతిలో నిర్మించారురష్ట్ర చరిత్రలోనే తొలిసారి హైదరాబాదు బయట మారుమూల దట్టమైన అటవీ ప్రాంతం మేడారంలో క్యాబినెట్ సమావేశం నిర్వహించి సరికొత్త అధ్యాయానికి తెర తీశారు. 100 రోజుల్లోనే మేడారం అభివృద్ధి పనులను నిర్వహించి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క పర్యవేక్షణలో మంత్రులు కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ నేతృత్వంలో మేడారం జాతర నిర్వహణలో 42,000 మందికి పైగా అధికారులు, సిబ్బంది భాగస్వాములయ్యారమేడారం జాతరలో పోలీసుల పెత్తనం చెలాయించడం పరిపాటిగా మారిందని,

ఈసారి కూడా అదే తరహా కొనసాగిందనే విమర్శలు అటు పూజారులు, ఇటు భక్తులనుంచి వెల్లువెత్తాయి. ప్రభుత్వం ఈసారి పూర్తిగా సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఇందుకోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసిందని, చివరకు వీఐపీ పాసులు కూడా పంచి పెట్టలేమని, వీఐపీలు, వీవీఐపీలు అర్థం చేసుకోవాలని మంత్రి సీతక్క ప్రకటించారు. అయితే జాతర ప్రారంభం కాగానే పూర్తిగా పోలీసుల పెత్తనంలోకి వెళ్లిపోయిందని, ఇతర శాఖల అధికారులకు కనీసం గౌరవం ఇవ్వలేదని, ఆఖరికి పూజారులను కూడా పట్టించుకోలేదని విమర్శలు వినిపించాయిసోషల్ మీడియా మార్కెటింగ్ సేపోలీసువారి వాహనమైనా, వారి కుటుంబ సభ్యులైన నేరుగా మేడారం చేరుకోవడం, గద్దెల ప్రాంగణాన్ని చేరుకొని వన దేవతలను దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారని, ప్రత్యేకంగా ఇందుకోసం పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి దర్శనానికి ఏర్పాట్లు చేసుకున్నారనే విమర్శలు వచ్చాయి. కొందరు వనదేవతల జాతరలో వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, భక్తులకు విశిష్టంగా సేవలు అందించినప్పటికీ మరికొందరు కేవలం జాతరలో తమవారికి పెద్దపీట వేసి దర్శన భాగ్యం కల్పించే విధంగా పనిచేశారనే విమర్శలు వెల్లువెత్తాయిఇది మేడారంలో కోళ్ల ధరమేడారం జాతర ముందుగా బ్రాయిలర్ కోడి ధర 300 రూపాయలకు విక్రయించగా, జాతర చివరి రోజు శనివారం 100 రూపాయలకు రెండు కోళ్లు విక్రయించారు. జాతరకు వచ్చే భక్తుల్లో అత్యధికులు సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోవడం, వెంటనే తిరుగు ప్రయాణం చేయడానికి అత్యధికులు ప్రాధాన్యం ఇచ్చారుదీనితో భక్తులు విడిది చేసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కోళ్ల దుకాణం నిర్వాహకులు ప్రధాన జాతర జరిగే శుక్ర శనివారాల్లో గిరాకీ లేక తెచ్చిన కోళ్లను తిరిగి తీసుకువెళ్లే పరిస్థితి లేక అగ్గువ ధరకు విక్రయించారు. మొదట్లో కాస్త లాభం వచ్చినప్పటికీ చివరలో కోళ్లను తిరిగి తీసుకువెళ్లే రవాణా భారం భరించలేక తక్కువ ధరకు విక్రయించాల్సి వచ్చిందని వాపోయారు. ఈసారి మేడారం జాతర తమకు ఆశించిన లాభాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# విచారణకు సహకరిస్తా

మొదటి పేజీ తరువాయి

ప్రకటించిన నేపథ్యంలో విచారణకు సంబంధించిన కార్యాచరణపై సిట్ సమాలోచనలు చేసింది. సిట్ చీఫ్ వి.సి.సజ్జనార్ నేతృత్వంలో సమావేశమై చర్చించింది. నందినగర్‌లోని కేసీఆర్ నివాసం వద్ద బందోబస్తు ఏర్పాట్లపై నగర పోలీసులు దృష్టి సారించారు.సిట్ నోటీసులే చట్టవిరుదఎర్రవల్లిలోని నివాసంలోనే తనను విచారించాలన్న సూచనను సిట్ అంగీకరించని నేపథ్యంలో కేసీఆర్ తాజాగా జూబ్లీహిల్స్ ఏసీపీకి ఇచ్చిన సమాధానంలో పలు అంశాలను ప్రస్తావించారు. 'మీరు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం. మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల బిజీ నేపథ్యంలో మరో తేదీలో విచారించాలని చెప్పా. అలాగే 65 ఏళ్లపైన ఉన్న వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే 160 సీఆర్పీసీ నిబంధనను మీ దృష్టికి తెచ్చా. తదుపరి నోటీసులన్నీ ఎర్రవల్లి నివాసానికే పంపాలని సూచించా. కానీ ఇది చెప్పిన తర్వాతా.. గుర్తు తెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను నందినగర్‌లోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలిసింది. ఆ లేఖ మీరే పంపినట్లయితే.. మీ సూచనల మేరకే అతికించినట్లయితే తీవ్రంగా ఆక్షేపిస్తున్నా. ఇది భారత రాజ్యాంగం, చట్టం, సుప్రీంకోర్టుల విషయంలో మీకు ఏమాత్రం గౌరవం లేదనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సతేందర్‌కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని పేర్కొంది. చట్టం నిర్దేశించిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని సూచించింది. వ్యక్తిగతంగా అందజేయాల్సి ఉన్న 160 సీఆర్పీసీ నోటీసుల విషయంలో మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాల్ని ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది. భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినా మీరు విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు. అది చెల్లదు. మీరిచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను హరించడమే. నేను మీ పోలీస్‌స్టేషన్ లేదా పొరుగు పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసించడంలేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుకు నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎన్నికల అఫిడవిట్, అసెంబ్లీ రికార్డులో ఉన్న చిరునామా ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారన్నదే ముఖ్యం. నేను కొన్నేళ్లుగా ఎర్రవల్లిలోనే ఉంటున్నా. అక్కడే నా వాంగ్మూలం నమోదు చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. హరీశ్‌రావు అఫిడవిట్‌లో సిద్దిపేట అని చిరునామా ఉన్నా హైదరాబాద్‌లో నోటీసు ఇచ్చారు. మీ ద్వంద్వ ప్రమాణాలను ఇది సూచిస్తోంది. మీరు గోడకు నోటీసు అంటించడం చట్టవిరుద్ధం. అయితే చట్టపరమైన అంశాలు ఎలా ఉన్నా బాధ్యతాయుతమైన భారత పౌరుడిగా దర్యాప్తునకు సహకరించాలని నిర్ణయించుకున్నా..' అని కేసీఆర్ పేర్కొన్నారుకేసీఆర్‌తో న్యాయవాదుల సమావేశంసిద్దిపేట జిల్లా మర్కూర్ మండలంలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో శనివారం ఉదయం మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు సమావేశమయ్యారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఏర్పాటైన సిట్.. నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ న్యాయవాదులతో భేటీ అయ్యారు. సాయంత్రం సీనియర్ న్యాయవాది రాంచందర్‌రావు వచ్చి కలిశారు. ఐపీఎస్ విశ్రాంత అధికారి ప్రవీణ్‌కుమార్ కూడా కేసీఆర్‌తో సిట్ నోటీసులపై చర్చించినట్లు తెలుస్తోంది.కేటీఆర్ సమక్షంలో చేరిఇంద్రసేనారెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆంఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్‌కు చెందిన భాజపా సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో భారాసలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

# ఎకనామిక్ సూపర్‌కిక్!

మొదటి పేజీ తరువాయి

గాలి మాటలు కాదని, ప్రజల జీవ న ప్రమాణాలు పెంచడమేనని నిరూపించామన్నారు. ఇకనైనా బురద రాజకీయాలు మాను కుని 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వాములు కావాలి.. లేదంటే ప్రజలే మీకు గుణపాఠం చెబుతారు' అని మంత్రి హెచ్చరించారు. దూసుకుపోతున్న తెలంగాణ వార్షిక వృదితెలంగాణ వార్షిక వృద్ధిలో దూసుకుపోతుంటే.. రాష్ట్రం వెనుకబడిందంటూ దుష్ప్ర చారం చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సంపదను సృష్టించి ప్రజల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నామన్నారు. దేశంలో ఉత్పత్తి రంగంలో కేవలం నాలుగు రాష్ట్రాలు 40 శాతం వాటాను కలిగి ఉంటే.. అందులో మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రా ల సరసన తెలంగాణ సగర్వంగా నిలబడిందన్నారుప్రపంచాన్ని శాసించబోయే జెన్-ఏఐ స్టార్టప్‌లలో దేశవ్యాప్తంగా 7 శాతం వాటాతో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచింది. బెంగళూరు, ఢిల్లీతో పోటీపడుతూ హైదరాబాద్ స్టా ర్టప్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఆర్థిక వ్యవ స్థ అంటే మా ప్రభుత్వ దృష్టిలో కేవలం అంకె లు కాదు, అది మన ఆడబిడ్డల భద్రత, మన యువతకు లభించే ఉపాధి. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే మా ప్రభుత్వ ఆకాం క్షఅందుకే, మహిళా కార్మికులపై ఉన్న పనివేళల ఆంక్షలను తొలగించామన్నారు. అన్ని రకా ల పరిశ్రమల్లో, అన్ని షిఫ్టుల్లో (24/7) సురక్షితంగా పనిచేసేలా నిబంధనల ను సడలించా మన్నారు. ఇది దేశంలో ఈ సా హసోపేతమైన నిర్ణయమన్నారు. దేశంలోని వ్యవస్థీకృత తయా రీ రంగంలో 5 శాతం ఉద్యోగాలు ఒక్క తెలంగాణలోనే ఉన్నాయని తెలిపారుఅన్ని రంగాల్లోనూ హైదరాబాద్. హైదరాబాద్‌ను కేవలం 'ఐటీ'కి మాత్రమే పరిమితం చేయాలన్నది మా ప్రభుత్వ ఆలోచన కాదు. అన్ని రంగాల్లోనూ కేరాఫ్ అడ్రస్‌గా ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. ఆ దిశగా మేం అడుగులు వేస్తు న్నాం. గుజరాత్‌తో పోటీపడుతూ హైదరాబాద్‌లోని ఫార్మా క్లస్టర్లు ప్రపంచ స్థాయి ప్రమా ణాలను అందుకున్నాయన్నారు. ఫార్మా క్లస్టర్లు కేవలం పెద్ద కంపెనీలకు మాత్రమే కాదు, ఎంతోమందికి ఉపాధినిచ్చే చిన్న, మధ్య తరహా (ఎంఎస్‌ఎంఈ) పరిశ్రమలకు కూడా వెన్నుదన్నుగా నిలుస్తున్నాయిహైదరాబాద్ నగరాన్ని ఒక అంతర్జాతీయ ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, 8.47 శాతం వార్షిక జీడీపీ వృద్ధి రేటుతో 2019- -2035 మధ్య ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెం దుతున్న 4వ నగరంగా మన హైదరాబాద్ రికార్డు సష్టించబోతోందన్నారు. 2018లో 50.6 బిలియన్ డాలర్లుగా ఉన్న హైదరాబాద్ జీడీపీ,, 2035 నాటికి 201.4 బిలియన్ డాలర్లకు చేరుకోబోతోందని ఆక్స్ ఫర్డ్ ఎకనామిక్స్ అంచనా వేసిందని మంత్రి తెలిపారు.హైదరాబాద్ 'ఈజ్ ఆఫ్ లివింగ్-- 2025' ఇండెక్స్‌లో టాప్ 10 నగరాల్లో ఒకటిగా నిలవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శమన్నారు. టెక్నాలజీతో వ్యవస్థలను మిళితం చేసి అవినీతికి చెక్ పెడుతుంటే.. ఓర్వలేక కొందరు మాపై లేనిపోనీ ఆరోపణలను చేస్తున్నారని మండిపడ్డా రు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలను సమన్వయం చేస్తూ 'భూభారతి' పోర్టల్ ద్వారా భూరికార్డుల నిర్వహణలో విప్లవాత్మక పారదర్శకతను తీసుకువచ్చామన్నారుల వ్యవస్థలో అక్రమాలకు తావులేకుండా జీపీఎస్ ఆధారిత వీఎల్‌టీఎస్ వ్యవస్థ అమలుతో పాటు రైతు పండించిన ప్రతి గింజ పక్కదారి పట్టకుండా నిఘా పెట్టామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 'స్మార్ట్ ట్రైబల్ ఫార్మింగ్' ద్వారా మారుమూల రైతులకు కూడా టెక్నాలజీని అందిస్తున్నామని చెప్పారు.ద్రవ్యోల్బణంలోనూ తెలంగాణ మెరుగైన పనితీరఆర్బీఐ నిర్దేశిత పరిమితుల ప్రకారం.. ద్రవ్యోల్బణం ప్లస్/మైనస్ -2శాతం బ్యాండ్‌లో 4 శాతం ఉండాలి. అంటే 2 శాతం నుంచి 6శా తం రేంజ్‌లో ఉండొచ్చు. 2023-24లో ద్ర వ్యోల్బణం జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ.. 2024-- 25 నుంచి తెలంగాణ మెరుగైన పనితీరును కనబరిచింది. 2024-25లో జాతీయ సగటు 4.63 శాతం ఉంటే.. తెలంగాణలో 3.67 శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి(ఏప్రిల్ - నాటి కి) జాతీయ సగటు 1.72 శాతంగా ఉంటే.. తెలంగాణలో 0.20 శాతంగా ఉంది ' అని తెలిపారు

# కాంగోలో.. కూలిన బొగ్గు గని

మొదటి పేజీ తరువాయి

సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఉత్తర కివు ప్రావిన్స్లో ఉన్న రుబాయా కొల్టాన్ గని ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందింది.అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ గని ఒక్కసారిగా కుప్పకూలింది. గనిలో పని చేస్తున్న కార్మికులతో పాటు, అక్కడ వ్యాపారం చేసుకునే మహిళలు, చిన్న పిల్లలు కూడా ఈ ప్రమాదంలో మరణించారని స్థానిక గవర్నర్ ప్రతినిధి లుముంబా కాంబెరే ముయిసా ధృవీకరించారు. వర్షాల వల్ల భూమి మెత్తబడటంతో కొండచరియలు విరిగిపడి కార్మికులు ఉన్న లోతైన గుంతలను కప్పేశాయి. సుమారు 200 మందికి పైగా సజీవ సమాధి అయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# లైవ్ సర్జరీలు, నిపుణుల చర్చ

హైదరాబాద్, : ఎర్రగడ్డలోని సెంట్ థెరిసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అడ్వాన్స్‌డ్ ల్యాపరాస్కోపిక్ హెర్నియా లైవ్ పొరుగు రాష్ట్రాల నుంచి సుమారు 100 మంది సర్జన్లు, వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అకడమిక్ ప్రోగ్రామ్‌కు నేషనల్ చాప్టర్ ఆఫ్ అఫి (ఏపీహెచ్‌ఐ), అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌ఐ) తెలంగాణ చాప్టర్ మద్దతు అందించాయి.

# నిర్లక్ష్యం వద్దు

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా గెలిచే సత్తా ఉన్నవారిని ఎంపిక చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలకు, మంత్రులకు సూచించారు. శనివారం అమెరికా నుంచి జూమ్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. సీఎం మాట్లాడుతూ... "సామాజిక సమతౌల్యం, గెలుపు, విధేయతలను ప్రామాణికంగా తీసుకుని మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేయాలి. వ్యక్తిగత ఇష్టాలు, ఒత్తిళ్లలో పార్టీ టికెట్లు కేటాయించవద్దు. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు ముఖ్యం. అందుకు అనుగుణంగా గెలుపు గుర్రాలను గుర్తించాలి. భారాస, భాజపా అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్టీ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జులంతా దృష్టిపెట్టాలి.ప్రధానంగా ప్రభుత్వం చేపట్టిన అభవృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడం, నాయకులు సమన్వయంతో పనిచేయడం లాంటి అంశాలను ముఖ్య నేతలు పర్యవేక్షించాలి. ప్రతిపక్షాల ఎత్తులకు పైఎత్తులతో ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ యంత్రాంగమంతా సిద్ధంగా ఉండాలి. గత ఎన్నికల ఫలితాలను పరిశీలించి బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలు, వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రభుత్వ పథకాల వివరాలను ఇంటింటికి వివరించాలి. లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, మంత్రులు.. నాయకుల మధ్య అంతరం లేకుండా చూడాలి. బరిలో రెబెల్స్‌ను విరమింపజేసేందుకు ప్రతి ఒక్కరితో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి" అని చెప్పినట్లు పార్టీ వర్గాలు వివరించాయి. 'సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకుంటారు. సోమవారం నుంచి అందుబాటులో ఉంటారు. 4వ తేదీ నుంచి 9 వరకు ఎన్నికల బహిరంగసభల్లో పాల్గొని ప్రసంగిస్తారు' అని పార్టీ నేతలు వివరించారు. ఈ నెల 4న మిర్యాలగూడ, 5న చొప్పదండి, 6న నిజామాబాద్, 7న పరిగి, 8న భూపాలపల్లి, 9న మెదక్‌లలో బహిరంగసభలు ఉంటాయని తెలిపారు. ఒక్కో సభకు కనీసం లక్షమంది వరకు హాజరయ్యేలా చూడాలని పార్టీ యోచిస్తోంది. తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలో నిలవకుండాఎన్నికల్లో తమకే టికెట్ వస్తుందని కాంగ్రెస్ పేరుతో పెద్దసంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు వేసినందున బీ-ఫారాల పంపిణీలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇన్‌ఛార్జి మంత్రులతో పంపిణీ చేయించాలని పీసీసీ నిర్ణయించింది. టికెట్ రానివారు గొడవలకు దిగకుండా, తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలో నిలవకుండా ముందుగానే వారితో చర్చించాలని స్క్రీనింగ్ కమిటీలకు సూచించింది. నిజంగా ప్రజల్లో బలమున్నవారు ఎవరనేది సర్వే ద్వారా గుర్తించి కమిటీ సమావేశంలో చర్చించాలని నిర్దేశించింది. ఆది, సోమవారాల్లో అభ్యర్థుల గుర్తింపు కార్యక్రమాలన్నీ పూర్తిచేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని కమిటీలకు సూచించింది. ప్రతి వార్డు లేదా డివిజన్ గెలుపును కమిటీ వ్యక్తిగత ప్రతిష్ఠగా భావించి బీ-ఫారాల పంపిణీ చేయాలని ఆదేశించింది.

# బిఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం.



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జనవరి 31,తరంగాలు:కేసముద్రం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ సునీత వీరు నాయక్ గెలుపు కోరుతూ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో కట్టు కాలువ మార్కెట్ బజార్ లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్య మంత్రి చేసిన





అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న అవస్థలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బిచ్యనాయక్ తండా సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్, బిఆర్ఎస్ నాయకులు బచ్చు పరమేశ్వర్, వంగాల అశోక్, తారాసింగ్, గుణిగంటి అశోక్, రుద్ర శ్రీకాంత్, రమేష్, కాసు సాయి తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్‌కు.. పైసలెట్లా..!

మొదటి పేజీ తరువాయి

కసరత్తు చేస్తుండటం కొంతలో కొంత సంతోషకరమంత్రి కసరత్తు.ఈ నేపథ్యంలోనే రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ నల్లగొండ జీవధార అయిన ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో సాగుతున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే నిధుల కేటాయింపుపై కసరత్తు చేస్తున్నారు. నిర్దేశించుకున్న గడువులోగా దీనిని ఎలాగైనా పూర్తిచేయా లని కణం కట్టుకున్నారు. అయితే..ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలంటే ఆర్థిక క్రమశిక్షణ అవసరమని రాజకీయ, ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.ప్రజావసరాలను గుర్తించి.. అందుకు అనుగుణంగా కేటా యింపులు ఉండాలని.. పైగా ఎప్పటిలోగా పూర్తిచేయాలనేదికూడా ముఖ్యమని వారంటున్నా రు. ఈ నేపథ్యంలో కొత్త ప్రాజెక్టులను చేపట్టడం, వాటికి భారీగా నిధులు కేటాయించడం కంటే.. నిర్మాణం మధ్యలో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసేలా నిధుల కేటాయింపు ఉండాలనేది ఇక్కడ కీలకమని చెప్పవచ్చు. ఆర్థిక ప్రణాళికతోపాటు.. బడ్జెట్‌లో సరైన కేటాయింపులు ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉంది.నీటిపారుదల శాఖ మంత్రిగా ఉత్తమ్ ఈ అంశాలపై కసరత్తు చేస్తున్నారు. పనులు చేసే కాంట్రాక్టరు, బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తూ.. గడువులోగా ఎస్ఎల్‌బీసీని పూర్తిచేయడంపై మంత్రి శ్రమిస్తున్నారు. రాబోయే బడ్జెట్‌లో దీనికి సంబంధించి నిధుల కేటాయింపు కీలకాంశంగా చెప్పవచ్చు. ఆ దిశగా కసరత్తు మొదలయ్యింది15 ఏండ్ల ప్రాజెక్టుపై.. తలోమాట.వాస్తవానికి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ఎప్పుడో 15 ఏండ్ల క్రితం ప్రారంభించారు. ఒక వినూత్న యంత్రంతో ఈ ప్రాజెక్టును చేపట్టినప్పుడు అందరిలోనూ ఆశ్చర్యం, ఉత్కంఠ నెలకొన్నాయి. అయితే ప్రాజెక్టు పూర్తవ్వడానికి గడువు పెంచుతున్నకొద్దీ.. ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతూ వస్తోంది. ఎన్నడో పూర్తిచేయాల్సిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను ఒక్కో ప్రభుత్వం ఒక్కో విధంగా ముందుకు తీసుకెళ్లడాన్ని మనం గమనించవచ్చుమధ్యలో సాంకేతిక సమస్యలు, నిధుల కొరత, పాలకుల నిర్లక్ష్యం, ఇంజనీర్ల వైఫలం.. ఇలా ఎన్నో కారణాల వల్ల ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో జలధారులు కురిపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు గడిచిన 15 ఏండ్లుగా నత్త నడకన సాగుతూ వస్తున్నది. ఎట్టకేలకు ఈ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పడం కొంత ఉత్సాహాన్ని కల్పిస్తున్నప్పటికీ.. గడవుపై తలోమాట చెప్పడం మాత్రం మరోసారి నిరాశకు గురిచేస్తోందిఎస్ఎల్‌బీసీని 2026లోగా సిద్ధం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పగా.. 2027 లోగా పూర్తిచేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పడం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేసి.. రాబోయే ఎన్నికల (2029)లోగా ఎస్-ఎల్‌బీసీని పూర్తిచేస్తామని చెప్పడంతో.. గడువుపై మరోసారి నీలినీడలు కమ్ముకునే పరిస్థితి కనపడుతోంనిధుల మాటేమిటి.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఎస్ఎల్‌బీసీ పూర్తవడా నికి ముఖ్యమైనవి నిధులే. తగినట్టుగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని నిపుణులు చెబుతున్నారు. అయితే ఎస్ఎల్‌బీసీ విషయంలో మరికొన్ని సాంకేతిక అవిభిన్నమైన భౌగోళిక పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిజానికి ఎప్పటి వరకు ఇది పూర్తవుతుందనే అంశంపై ఒక స్పష్టత అవసరం. అప్పుడే అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించవచ్చుఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టరు ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారా అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఎందుకంటే.. ప్రస్తుత కాంట్రాక్టు సంస్థలో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల కారణంగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్ సీఎల్‌టీ) పరిధిలోకి వెళ్లింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత కాంట్రాక్టరే ఈ పనులను సాగుతారా అనే విషయంలో స్ప ష్టత అవసరం. దాదాపు 15 ఏండ్ల క్రితం ప్రా రంభించిన ప్రాజెక్టుకు మొదటి నుంచి భౌగోళిక పరిస్థితులు, నిధుల కేటాయింపు, అసమర్థ నిర్మాణ సంస్థ లాంటి అంశాలే అడ్డంకులుగా చెప్పవచ్చు.

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్దేన రమేష్

చెన్నారావుపేట జనవరి 31 తరంగాలు

చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే ప్రభాకర్ గారు మరణించగా చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్ వారి భౌతికకాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,వార్డు మెంబెర్స్ పోతరా జురాజు, అన్నెబోయిన రమేష్,పురంమల్లయ్య,నందికొండ దేవేందర్



రెడ్డి,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కర్రే రమేష్,కీసరి రమేష్,కోరే అశోక్,కోరే రవి,కోరే బక్కులు గ్రామపార్టీనా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కౌన్సిలర్ బరిలో నేను సైతం..

**కాంగ్రెస్ రెబల్ అభ్యర్థియూత్ కాంగ్రెస్ యువ నాయకుడు. అంగోత్ సరిత బాలనాయక్**
**పట్టణాభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మీ ముందుకు..**



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.31, తరంగాలు:కేసముద్రం అభివృద్ధికి యువత స్వరం వినిపించే సమయం వచ్చింది.యూత్ కాంగ్రెస్ యువ నాయకుడు. అంగోత్ సరితబాల నాయక్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి కేసముద్రం మునిసిపాలిటీ 15 వ వార్డు అభివృద్ధి రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా నా శాయశక్తుల కృషి చేస్తాను.

### కామినేని హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేసిన

# చీపునుంతలసర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ



కల్వకుర్తి.జనవరి 31 తరంగాలు ప్రతినిధి

తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ డాక్టర్స్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది.ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ శృతిక, డాక్టర్ రిషి చీపునుంతల, తుమ్మలకుంట తాండ రెండు గ్రామాల యొక్క సుమారు 280 మంది గ్రామ ప్రజలకు బీపీ, షుగర్,కంటికి సంబంధించిన పరీక్షలు, జ్వరం, వొళ్ళు నొప్పులు, కాళ్ళ నొప్పులు మొదలగు ఇతర సమస్యలకు పరీక్షలు నిర్వహించి చూడడం జరిగింది.డాక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి, ప్రతీ రోజు ఉదయం వ్యాయామం చేస్తూ, సరైనఆహారం తీసుకొనిఆరోగ్య జాగ్రత్తలుపాటించాలనిప్రజలకుతెలియజేశారు.అదేవిధంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూడాక్టర్స్ దైవంతో సమానం అనే సామెత గుర్తుకొస్తుంది. ఇలాంటి మంచి కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు చేయడం చాలా



సంతోషకారం, డాక్టర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి రాజు, మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మిద్దె చెన్నకేశవులు, వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, ఎం.రాజు, గుమ్మడి శారదా, ఆల్వాల్ రెడ్డి, అంజమ్మ, రాజు, సెక్రటరీ యాదగిరి, జిపిఓ భాగ్యలక్ష్మి , టెక్నీషియన్.టీ. సందీప్, నాయకులు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్రఅభ్యర్థి కోడెల లలిత గణేష్‌కు జేజేలు పలుకుతున్న జనం

**సుభాష్ నగర్ కాలనీ అభివృద్ధిదేయంగాముందుకెళ్తాను అంటున్న ఎనిమిదో వార్డ్ స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్**




కల్వకుర్తి జనవరి 31 తరంగాలు ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో ఎనిమిదవ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్ సుభాష్ నగర్ కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోడెల లలిత గణేష్ యాదవ్ గెలుపు కోసం ముమ్మరప్రచారంచేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగాబరిలో గుతున్నారు.సుభాష్ నగర్ కాలనీ ప్రజలు మాట్లాడుతూ ఏ పదవి లేకుండా సుభాష్ నగర్ కాలనీ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి కోడెల లలిత గణేష్ యాదవ్ అని అలాంటి వ్యక్తికి సుభాష్ నగర్ కాలనీ గడప గడప నుండి ముందుకు వచ్చి సపోర్ట్ చేస్తున్నామని త్వరలో కాబోయే కౌన్సిలర్ ఎలక్షన్ లో ఎనిమిదో వార్డ్ సుభాష్ నగర్ కాలనీ స్వతంత్ర అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించి గెలిపే కానుకగా ఇస్తామని సుభాష్ నగర్ కాలనీవాసులు మీడియాతో వివరించారు.ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ మాట్లాడుతూ సుభాష్ నగర్ కాలనీ ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని సుభాష్ నగర్ కాలనీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకు వెళ్తానని సమస్యలపై తన పోరాటం ఆగదని సుభాష్ నగర్ కాలనీలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా తమ ముందుండి ఆ సమస్య పరిష్కరిస్తానని సుభాష్ నగర్ కాలనీ ప్రజలు స్వచ్ఛందంగాముందుకు వచ్చిత మవెంటతిరుగుతున్నారని వారికికృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ యువత సుభాష్ నగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

ఆదివారం 1 ఫిబ్రవరి 2026

# మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండా



కల్వకుర్తి జనవరి 31తరంగాలు ప్రతినిధి
కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంతు యాదవ్ కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కటారి పద్మ తిరుపతయ్య యాదవ్ పోటీ చేయడం జరుగుతుంది. కాబట్టి అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని సుభాష్ నగర్ కాలనీలో8 వ వార్డులో ప్రధాన సమస్యలు ఉన్నాయని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ. మొదలగు సమస్యలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉన్నారని సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డు అభివృద్ధి పనుల కోసం రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని త్వరలోనే అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని ఈసారి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని సుభాష్ నగర్ అభివృద్ధి కి బాటలు వేయాలని అన్ని కాలనీల కన్నా సుభాష్ నగర్ కాలనీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకెళ్తామని సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డు ప్రజల ఆశీర్వాదాలు కావాలని అత్యధిక మెజార్టీతో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# తరంగాలు జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన టి ఎస్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 31 తరంగాలు : రెండు తెలుగు రాష్ట్రాల్లో దినదినాభివృద్ధి చెందుతున్న తరంగాలు జాతీయ దినపత్రిక క్యాలండర్ ను తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో బొల్లె పోగు అప్పారావు ఆధ్వర్యంలో టి ఎస్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తరంగాలు జాతీయ దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని అన్యాయాలను, అక్రమాలను తరంగాలు జాతీయ దినపత్రిక అడ్డుకొని ప్రజలకి న్యాయం చేయాలని, ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. తెలుగులోనే కాకుండా ఇంకా ఇంగ్లీష్, హిందీ, తదితర భాషల్లో కూడా ఈ పత్రిక అభివృద్ధి చెందాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి జెడ్ ఎస్.జైపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ రాధాకృష్ణ,మధిర యూనిట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, తాళ్లూరు శ్రీకాంత్, టీఎన్జీవోస్ నగర కోశాధికారి కొప్పుల దిలీప్, అక్షర విజేత దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇసుంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.2

# డీజీపీని కలిసిన రాజనాల శ్రీహరి

వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 31,(తరంగాలు)
శనివారం రోజు హైదరాబాదులో డిజిపి కార్యంలో మేడారం జాతర విజయవంతం అయిన సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డిని మర్యాదపురం కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు రాజనాల శ్రీహరి అనంతరం రాజనాల మాట్లాడుతూ మేడారం జాతర ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాత్రలో ఎక్కడ కూడా అవంతిక సంఘటన జరగకుండా ట్రాఫిక్ విషయంలో కానీ సమ్మక్క ప్రాంగణంలో గాని వాటర్ పెన్సిల్ గాని ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఈరోజు అధికారులు గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇంత పెద్ద ఎత్తున మేడారం జాతర సక్సెస్ కావడానికి ప్రత్యేకంగా వేం నరేందర్ రెడ్డి కి సీతక్క కి పోలీసులు ఉన్నతాధికారులకు ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు



తెలియజేసిన మీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ పూజారులకు సన్మానం




జఫర్గడ్ ప్రతినిధి జనవరి 31,(తరంగాలు): సమ్మక్క సారలమ్మ పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా భక్తజన సందోహ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ పూజారులకు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ పొన్నాల సంయుక్త సహాయంతో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుడి పూజారులను శాలువాతో సన్మానం చేయడంజరిగింది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల తరువాత సమ్మక సారలమ్మ జాతర జఫర్గడ్లో నిర్వహించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపినారు.గ్రామ సర్పంచ్ కుల్ల మోహన్ రావు,లైన్స్ క్లబ్ స్టేషన్గన్పూర్ ,ట్రెజరర్ మెరుగు బాలరాజు, సభ్యులు కన్నా రాజ్ కమల్,మెరుగు రాజు, శ్రవణ్, మాడ శ్రీధర్,బైరి వెంకటేశ్వర్లు, సంతోష్,కందగట్ల శివప్రసాద్,అబిడి రత్నాకర్, సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని వృద్ధుడి ఆత్మహత్య..

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి.31, తరంగాలు: ఉరివేసుకుని వృద్ధుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కల్వల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై కె.క్రాంతి కుమార్ తెలిపిన కథనం ప్రకారం కల్వల గ్రామానికి చెందిన గద్దం ముత్తయ్య (70) వ్యవసాయ కూలీ అతను గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో మానసిక బాధను భరించలేక శనివారం ఇంటి వెనకాల గల రేకుల ఏర్పాటు చేసుకున్న బాత్రూంలో ఇనుప పైపుకి వైరు తాడుతో ఉరివేసుకొని మృతి చెందాడని, మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారని మృతుడి భార్య ముత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### టి ఏ ఈ ఓ ఎ టీఎన్జీవోస్ యూనియన్ అనుబంధం

# ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 31 తరంగాలు : ఖమ్మం జిల్లాలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో శనివారం తెలంగాణ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టి ఏ ఈ ఓ ఏ) జిల్లా ఫోరమ్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. ఎన్నికల అధికారిగా పెద్దినేని రాధాకృష్ణమూర్తి టిఎన్జిఓస్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించి, ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎం.డి. జానీ బాబా (ఏ ఈ ఓ కుసుమంచి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం మూడు సంవత్సరాల కాలపరిమితి వరకు పదవిలో కొనసాగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు.ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు: పదవి పేరు పని చేస్తున్న ప్రాంతం అధ్యక్షుడు ఎం.డి. జానీ బాబా కుసుమంచి అసోసియేట్ ప్రెసిడెంట్, కె.శ్రీకాంత్ రఘునాథపాలెం ఉపాధ్యక్షుడు,ఎం.వెంకటేశ్వర్లు ఖమ్మం అర్బన్ ఉపాధ్యక్షుడు, ఎం.ఆదర్శ్ ఖమ్మం రూరల్ ఉపాధ్యక్షురాలు, (మహిళా) ఎ. మౌనిక ముదిగొండకార్యదర్శి, యు. శివకృష్ణ రఘునాథపాలెం కోశాధికారి,ఆర్. బాలకృష్ణ ఏన్కూర్ జాయింట్ సెక్రెటరీ, జి. దీపక్ రెడ్డి కామేపల్లి జాయింట్ సెక్రటరీ, బి.సాయి కుమార్ తల్లాడ జాయింట్ సెక్రటరీ,(మహిళా) కె. ప్రతిభ, రఘునాథపాలెం, కల్చరల్ సెక్రటరీ, కె.నరేష్ , పెనుబల్లి స్పోర్ట్స్ ఒ గేమ్స్ సెక్రటరీ కె. గురుమూర్తి మధిర,ఆర్గనైజింగ్



సెక్రటరీ జి. శివకుమార్ తల్లాడ,వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా (ఎగ్జిక్యూటివ్ మెంబర్స్) ఎస్. సైదులు, జి. హరికృష్ణ, ఎన్. నాగసాయి, ఎ. వాసంతి, బి. అవినాష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని యూనియన్ కార్యకలాపాలలో కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్ జైపాల్ విజయకుమార్, టౌన్ ఉపాధ్యక్షుడు దిలీప్ పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

ములుగు, జనవరి 31,తరంగాలు : వన దేవతలు మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ తల్లులను టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ దర్శించుకుని, మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీ సమ్మక్క సారక్క తల్లులను వేడుకున్నట్లు తెలిపారు.



# 15వ వార్డులో బిజెపి ఇంటింటి ప్రచారం.



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 31, తరంగాలు:కేసముద్రం మున్సిపల్ ఎన్నికలకు శుక్రవారంతో నామినేషన్ల పర్వం ముగియడంతో శనివారం నుండి అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో బిజెపి అభ్యర్థి బానోత్ శారద రాము ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల మనుగడకు కేంద్ర ప్రభుత్వం నిధులిస్తుందని, బిజెపి పాలనలో దేశం అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీపడుతుందని, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపి కి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.

# పాఠశాలకు కంప్యూటర్స్ అందజేత

జఫర్గడ్ ప్రతినిధి,జనవరి 31,(తరంగాలు): మండలంలోని తిమ్మంపేట గ్రామ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలకు వైటెక్ సిస్టం ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 5 కంప్యూటర్లను అందజేయడం జరిగింది. ఇవి మార్కెట్లో వాటి విలువ లక్ష యాభై వేలకు పైగా ఉంటుంది.ఈ సందర్భంగా ఆ సంస్థకు పాఠశాల తరఫున,గ్రామం తరపున ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.



జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper



# రాజకీయ కక్ష సాధింపుతో కేసీఆర్ కు నోటీసులు

## మాజీ ఎంపీ నామ కేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 31 తరంగాలు : మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ కి సిట్ నోటీసులు జారీ చేశారని మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు మండిపడ్డారు.బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ విచారణకు సహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని, తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారని అయితే ఏకపక్షంగా తిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని నామ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

### రాజకీయ కక్ష సాధింపు తో కేసీఆర్‌కు

# నోటీసులుకడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి జనవరి 31 తరంగాలు ప్రతినిధి

కేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు. మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయకమున్సిపల్ ఎన్నికల వేళ ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ కి సిట్ నోటీసులు జారీ చేశారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మండిపడ్డారు.బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ తీవ్రంగా స్పందించారు.ఈసందర్భంగామాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ విచారణ కుసహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని,తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారనిఅయితేఏకపక్షంగాతిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలుచేస్తున్నారని,తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి



చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# ప్రత్యర్థుల వి సొల్లు కబుర్లు మావి చేతల పనులు

### పదేళ్ల దొరల పాలనలో పేదలకు ఒరిగింది శూన్యం
### కమిషన్ల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం ఏమైందో చూడండి
### ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ పై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 31 తరంగాలు : ఏదులాపురం మున్సిపాలిటీ : "ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.అకౌంట్లు నింపుకోవడమే గత పాలకుల ధ్యేయంప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యంతాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే



వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, ?500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఏదులాపురానికి కొత్త హంగులుఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

### డీసీసీ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే

# ఉమా మురళీ నాయక్ సమక్షంలో చేరికలు



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 31, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం హనుమంతరావు నగర్ కాలనీ 5వ వార్డు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారిలో రావిళ్ళ మహేష్, బోనగిరి శ్రీకాంత్, బోనగిరి రాజశేఖర్, సంతోష్, నీరుటి రంజిత్, కొమ్ము గణేష్, లు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి , పాయిరాల ప్రభాకర్, లాకావత్ బాలు నాయక్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, పోకల శ్రీనివాస్, లు పాల్గొన్నారు.

# పేద బిడ్డలు ఉన్నత చదువులు చదవాలి

### దళిత బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న మాస్ సంస్థ....
### సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ విజయ్ కుమార్ సీనపెల్లి

ఐనవోలు, జనవరి 31, తరంగాలు :పేద బిడ్డలు ఉన్నత చదువులు చదివి,ఉన్నంతంగా ఎదగడమే లక్ష్యంగా మాస్ సంస్థ పనిచేస్తుందని డాక్టర్ విజయ్ కుమార్.,(ఉమ్మడి వరంగల్ జిల్లా మాస్ ఇంచార్జ్) అన్నారు. అయినవోలు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రాడపాక భారత్ తండ్రి లేని నిరుపేద విద్యార్థి (సీవీర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్.,హైదరాబాద్ లో 2 ఇయర్ చదువుతున్నాడు) చదువులో ఎంతో ప్రతిభ ఉన్నా ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంబం, తల్లి కూలి చేసి చదివిస్తున్న వీరి కుటుంభం నేపథ్యం తెలుసుకున్న మహా ఆది సేవ సంస్థ సభ్యులు డా'జన్ను నరేందర్ సంస్థ దృష్టికి తీసుక వెళ్లగా,శనివారం సంస్థ నుండి విద్యార్థికి కళాశాల ఫీజు,పుస్తకాల మరియు హాస్టల్ వసతి 6 నెలలకు గాను సంస్థ నుండి 30,400 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు డా ' విజయ్ కుమార్‌లి మాట్లాడుతూ డా బి.ఆర్ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ అనే సిద్ధాంతం మీద మాస్ గత 6 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో, దాదాపు 250 మంది పేద విద్యార్థులకు రూ.33,18,208 ఆర్థిక సహాయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాలలో అందించారని




తెలిపారు. ఎవరైనా నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపరమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్ సంస్థ సభ్యులు , ఇరుగు వెంకన్న,ఇల్లందుల బాబు., లింగాల శ్రీనివాస్., డా విక్రమ్ కుమార్, మునిగాల వినయ్ కుమార్ పాల్గొన్నారు.

### తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్

# అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం, జనవరి 31,తరంగాలు: తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ రూపొందించిన క్యాలండర్‌ను టీ ఎస్ ఎస్ ఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం సాయి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ శనివారం ఆవిష్కరించారు. ఈ





సందర్భంగా సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో టి ఎస్ ఎస్ ఎ ,విద్యార్థుల కోసం మెస్ చార్జ్ కోసం ,ఫీ రెంబర్స్మెంట్ కోసం ,గురుకులాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం వసతి సౌకర్యాలు అందించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామని

### 13వ వార్డులో ఇంటింట

# ప్రచారంలో జావాజీ రామస్వామి యాదవ్

కల్వకుర్తిజనవరి 31 తరంగాలు ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ గాంధీనగర్ కాలనీ 13వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా జావాజీ రామస్వామి యాదవ్ పోటీ చేస్తున్న వార్డులో ముమ్మరంగా ఇంటింటిప్రచారంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 13వ వార్డు కాలనీవాసులు మాట్లాడుతూ13 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచినా జావాజీ రామస్వామి యాదవ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా గాంధీనగర్ కాలనీ అభివృద్ధి లక్ష్యంగాముందుకు వస్తున్న జావాజీ రామస్వామి యాదవ్ కు ఓటు వేసి గెలిపిస్తామని వారు అన్నారు. 13 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జావాజీ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధి చెందిందని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో కల్వకుర్తి నియోజకవర్గం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. మాజీ చైర్మన్ హెడ్మాసత్యం కల్వకుర్తి రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకేదక్కుతుందన్నారు.13వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నామని భారీ మెజారిటీతో గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు గాంధీ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ఆదివారం 1 ఫిబ్రవరి 2026

# నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు**




వరంగల్ ప్రతినిధి,31 జనవరి, తరంగాలు: జిల్లాలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో, అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు వీరా రెడ్డిలతో కలిసి జిల్లా నోడల్ అధికారులతో కిల్లు శివకుమార్ నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమష్టిగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం సూచనల మేరకు సమయానికి పూర్తి చేయాలని, అన్ని అంశాలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సిబ్బంది కేటాయింపు, శిక్షణ, లాజిస్టిక్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నోడల్ అధికారులు తమ విధుల నిర్వహణలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతత్వంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతర పర్యవేక్షణతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించాలని అన్నారు. ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను అత్యంత బాధ్యతతో, తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో అందరూ అంకితభావంతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు భాస్కర్, సుధీర్ కుమార్, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

**-రద్దు చేసే వరకు పోరాడాలని కార్మికులకు పిలుపు.**
**-సమ్మెకు సంబంధించిన కరపత్రం బుక్లెట్ ఆవిష్కరణ.-**
**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు: కే.శాంతిరాజు.**



దేవీపట్నం.: పోలవరం జిల్లా దేవీపట్నం మండలం సిఐటియు ఆధ్వర్యంలో మండల కో కన్వీనర్ బి.నరసింహ అధ్యక్షతన కొండమొదల కాలనీలో మండల సమావేశం నిర్వహించారు,. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శాంతి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికుల్ని నష్టం కలిగించే, బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు నవంబర్ 21వ తేదీ నుండి అమల్లోకి తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక,సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడి పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పోలవరం జిల్లా యావత్తు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాలు, బుక్ లేటు



ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శాంతి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగుదేశం,జనసేన, వైయస్సార్సీపి పార్టీల ఎంపీలు పార్లమెంట్లో ఆమోదం తెలిపిన విషయాన్ని కార్మికులు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ నష్టదాయకమైన లేబర్ కోడ్ల వల్ల కార్మికుల వేతనాలు తగ్గడం వల్ల మార్కెట్లు మరింత కుదేలు అవుతాయని అన్నారు. అలా కాకుండా ఉండాలంటే కార్మికులు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సంఘంలో ఉన్న లేకున్నా ప్రతి కార్మికులు ఫిబ్రవరి 12వ తేదీన పని బంద్ చేసి మండల జిల్లా కేంద్రాలలో జరిగే ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేసి పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ బి నరసింహ, మధ్యాహ్నం భోజనం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం,వెంకట రామలక్ష్మి, స్కూలు శానిటేషన్ కార్మికులు కే భవాని, వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం





వేపాడ,: మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయు డు పేట ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగా యి..ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లుగా మండల విద్యాశాఖాధికారులు నాగభూషణం, బాల భాస్కర్ రావు, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం. నారాయణమూర్తి, వేపాడ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు, ఎస్ ఎంసీ చైర్మన్ ఏడువాక భవాని, కమిటీ సభ్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణు, జడ్పీ హైస్కూల్ సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు, పలువురు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈఓ నాగభూషణం రావు విద్యార్థులను ఉద్దేశించి పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో తెలియజేశారు. మరో ఎంఈఓ బాల భాస్కరరావు మాట్లాడుతూ పరీక్షల్లో విద్యార్థులు ముందుకు దూసుకు పోవాలని, పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం. నారాయణమూర్తి తన అనుభవాలను తెలియజేస్తూ, విద్యార్థులకు తగు సూచనలు సలహాలను అందించారు. మారుమూల గ్రామంలో పుట్టి ఆదర్శ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ, పాఠశాల కీర్తిని అత్యున్నత స్థాయికి తీసుకెళుతున్న విద్యార్థులను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్లపుడు క్రమశిక్షణతో మెలగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఒకేషనల్ విద్యలో ఐటి ఉపాధ్యాయులుగా పనిచేసి ఎస్ ఎస్ ఏలో ఒకేషనల్ కోఆర్డినేటరుగా ఉన్నత పదవి పొంది బదిలీ అయిన జగదీష్ మాస్టారికి ఈ సందర్భంగా సన్మాన సత్కారాలను జరిపి వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా కొత్తగా నియమించబడిన అర్థశాస్త్ర ఉపాధ్యాయురాలు త్రివేణి,ఐటి ఉపాధ్యాయురాలు లావణ్యలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్లకు జూనియర్లు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అలాగే పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేశారు. తదుపరి వివిధ రంగాల్లో రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి లో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్షలలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం,100% హాజరు నమోదు చేసిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులను,విద్యార్థులను ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు అభినందించారు.

# అరకు మారథాన్ ఘనంగా ప్రారంభం: చాంపియన్స్‌కు బహుమతులు






అరకులోయ : అరకు ఫెస్ట్‌లో భాగంగా నిర్వహించిన అరకు మారథాన్ ఘనంగా ముగిసింది. రవ్వలగూ డ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుండి అంజోడ, అరకు పైనరీ వరకు 5 కిలోమీటర్ల మార్గంలో జరిగిన ఈ ఈవెంట్‌లో 5 నుండి 60 సంవత్సరాల వయసు వరకు సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇది అరకు ఫెస్ట్‌కు మరింత ఉత్సాహం, అందం తెచ్చిపెట్టిందిఅల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ, క్రీడల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరు, ఖ్యాతి, శారీరక-మానసిక ఆరోగ్యం లభిస్తాయని తెలిపారు. ఈ ప్రాంతంలో క్రీడల ప్రతిభకు కొదవ లేదని, స్థానికుల శరీర సౌష్టవం, శక్తిని క్రీడల్లో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సంకల్ప బలంతో ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో రాణించే సత్తా ఉందని, అరకు మారథాన్ వంటి ఈవెంట్ల ద్వారా మరింత మెరుగుపడాలని సూచించారు. జమైకా దేశం క్రీడల ద్వారా ప్రపంచవ్యాప్తంగా పేరు సాధించిన ఉదాహరణను చెప్పారు. భారతదేశం ప్రపంచ సంపన్న దేశాల్లో మొదటి ఐదులో ఉండటం గర్వకారణమని, రాబోయే ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలవాలని కృషి చేయాలని ఆయన అన్నారుస్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని, రాజకీయాల కంటే క్రీడల గురించి క్కువ మాట్లాడే రోజులు రావాలని కోరారు. స్థానిక కోచ్ సింహాద్రి వంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి గ్రామంలో శిక్షణ ఇవ్వాలని సూచించారు.అరకు యోగా పరంగా గుర్తింపు పొందిందని, విద్యార్థులచే 108 సూర్య నమస్కారాలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ వేదికపైనా అరకు యోగాను ప్రస్తావిస్తారని తెలిపారు.జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, యువత క్రీడల వైపు ఆసక్తి చూపితే దురలవాట్లకు దూరంగా ఉండి, ఏ రంగంలోనైనా రాణించగలరని, ఈ ప్రాంత శక్తివంతమైన శరీర నిర్మాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.విజేతలు మరియు బహుమతులు:ప్రథమ బహుమతి: వి. రమేష్ (గన్నెల గ్రామం) – ?15,000రెండవ బహుమతి: విశాల్ అభిషేక్ – ?10,000మూడవ బహుమతి: వి. అప్పలస్వామి – ?5,000నాలుగవ స్థానం (సంయుక్తంగా): జి. అద్ద, వి. మోహన్ రావు (గన్నెల గ్రామం)ఐదవ బహుమతి: వి. శ్యామ్యూల్ (మజ్జివలస గ్రామం)విజేతలకు అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. మారథాన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, స్థానిక గ్రామ సర్పంచ్ దాసు బాబు, డి.ఎస్.పి అభిషేక్, ఇన్చార్జ్ ఆర్డిఓ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి, డిఎస్టీఓ, ఫారెస్ట్ రేంజ్ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు పై అసత్య ప్రచారం మానుకోండి

**-మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**




చోడవరం : చోడవరం వెంకటేశ్వర స్వామి దేవస్థానం వచ్చిన మాజీ మంత్రివర్యులు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు చోడవరం నియోజవర్గ సమన్వయకర్త శ్రీ గుడివాడ అమర్నాథ్ శ్రీవారిని దర్శించుకుని కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి తిరుమల దేవస్థానం శ్రీవారు లడ్డు లో జంతువు పదార్థాలు ఉన్నాయని అసత్య ప్రచారాన్ని నిలదీశారు హైకోర్టు శ్రీవారు లడ్డులో ఎటువంటి జంతువు పదార్థాలు లేవని ధృవీకరించడంతో అసత్య ప్రచారాన్ని మానమని సన్మార్గములో ఉండమని తిరుమల దేవదేవునితో ఆటలాడితే సహించబోయేది లేదని ఆ దేవదేవుడు తప్పక కూటమి ప్రభుత్వం నాయకులను శిక్షిస్తాడని తెలియజేస్తూ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడటం కాదు సన్మార్గంలో ఉండాలని సద్భావ-నతో పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు మరియు చోడవరం పట్టణ నాయకులు ముఖ్య కార్యకర్తలు భక్తులు యవన్మంది పాల్గొని జయప్రదం చేశారు.

# నేడే కేంద్ర బడ్జెట్

అనిశ్చితుల నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో దేశీయ వృ ద్ధి లక్ష్యాలకు, ద్రవ్యలోటు నియంత్రణకు మ ధ్య బడ్జెట్ ఒక చక్కటి సమన్వయాన్ని సాధించాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక క్రమ శిక్షణ మార్గంలో స్థిరంగా పయనిస్తోంది. కోవి డ్ సమయంలో 9.2 శాతం ఉన్న ద్రవ్యలోటు ను 2026 ఆర్థిక సంవత్సరానికి 4.4 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోం ది. ఈ మార్గం నుంచి ప్రభుత్వం పెద్దగా పక్క కు వెళ్లకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారమోదీ ప్రభుత్వంలో 15వ బడ్జెప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్ కాగా, నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికా ర్డు సృష్టించనున్నారు. గత బడ్జెట్లో మధ్యతరగతి వినియోగాన్ని పెంచేందుకు పన్ను రాయి తీలపై దృష్టి సారించగా, ఈసారి వినియోగాన్ని ప్రోత్సహించే విధానం పరిమితంగానే ఉంటుందని తెలుస్తోంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగాల్లో మూలధన వ్యయాన్ని పెంచడంపైనే ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించవచ్చని మార్కెట్ వర్గాలు అంటున్నా యి. పెట్టుబడిదారులు ప్రభుత్వ రుణాల వివరాలు, ద్రవ్యలోటు లక్ష్యాలు, కొత్త అప్పుల ప్రణాళికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారుఆదివారమైనా.. పూర్తిస్థాయి ట్రేడింగఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025-26, వచ్చే ఆర్థిక సంవత్సరానికి (ఎఫ్‌వై27) వృద్ధి రేటు 6.8% నుంచి 7.2% మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 7.4% కంటే కొంచెం తక్కువ. బడ్జెట్ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో పూర్తిస్థాయి ట్రేడింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.

# హెడ్, నెక్ ఆంకాలజీ సమ్మిట్

హైదరాబాద్, : యశోద హాస్పిటల్స్ -హైటెక్ సిటీ, ఆంకాలజీ విభాగం నిర్వహించిన అంతర్జాతీయ హెడ్ అండ్ నెక్ ఆంకాలజీ సమ్మిట్-2026 సదస్సు ను సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ ప్రారంభించారు. ఈ సదస్సుకు ప్రపం చ నలుమూలల నుంచి 500 మందికి పైగా ఆంకాలజీ వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ లో హెడ్ అండ్ నెక్ క్యాన్సర్‌ను అత్యంత ఖచ్చితత్వంతో ముందస్తుగా గుర్తించడం కోసం ఏఐ- ఆధారిత హెడ్ అండ్ నెక్ ఆంకాలజీ క్లినిక్‌ను ప్రారంభించారుఈ క్లినిక్ రోగి జన్యు పరమైన, మాలిక్యులర్ ప్రొఫైల్‌ను విశ్లేషించ డం ద్వారా, ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైన చికిత్సను రోబోటిక్ సర్జరీ, టార్గెటెడ్ థెరపీలు, ఇమ్యునోథెరపీ వంటి ఏఐ -ఆధారిత చికిత్స ప్రణాళికను అందించడంపై దృష్టి పెడుతుంది. ఈ క్లినిక్ వ్యక్తిగతీకరించిన క్యాన్సర్ సంరక్షణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. ఎస్.రావు అన్నారు.మిషనర్ రమేష్ మాట్లాడుతూ.. తల, మెడ క్యాన్సర్లు భారతదేశంలోని మొత్తం క్యాన్సర్ . భారతదేశం లో 50 ఏళ్ల వయస్సు వారిలో ఈ క్యాన్సర్ సర్వసాధారణంగా ఉన్నప్పటికీ, పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనదేశంలో అధిక శాతం మంది రోగులు చిన్న వయస్సులోనే ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. ఈ క్యాన్సర్‌ను అత్యంత ఖచ్చితత్వంతో ముందస్తుగా గుర్తించడం ప్రారంభించడం అభినందనీయమన్నారు. చికిత్సకు నిర్ణయాత్మక మార్పుయశోద హాస్పిటల్స్ -హైటెక్ సిటీ, క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ చినబాబు సుంకవల్లి మాట్లాడుతూ.. ఈ ఏఐ- ఆధారిత హెడ్ అండ్ నెక్ ఆంకాలజీ క్లినిక్ సాంప్రదాయ ప్రోటోకాల్స్ నుంచి జీవశాస్త్రం -ఆధారిత, రోగి-నిర్దిష్ట చికిత్సకు నిర్ణయాత్మక మార్పును సూచిస్తుందన్నారు.

# కేసీఆర్ ఫ్రీడం ఫైటరా?



**రేపోమాపో జైలుకు వెళ్లేవాళ్లే..!**
**మోదీ కూడా సిట్‌ను ఎదుర్కొన్నారు..**
**బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలన**
**బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్ రావు**

హైదరాబాద్, : 'బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఏమైనా ఫ్రీడం ఫైటరా? రేపోమాపో జైలుకు పోయే వాళ్లే కదా.. ఆయన కూడా చట్టానికి సహకరించాల్సిందే' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అంటే ప్రజల్లో నమ్మకం లేదన్నారు. బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తో ఫామ్‌హౌస్ కేసులుపెట్టి చివరకు ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యిందని ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఎన్ రాంచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడారుఫామ్‌హౌస్ అన్నా... ఫామ్‌హౌస్ రాజకీయాలన్నా బీఆర్ఎస్‌కు మక్కువ అని తెలిపారు. ఎవరెవరికి ఎన్ని ఫామ్‌హౌస్‌లున్నాయో ప్రజలకు తెలుసన్నారు. గతంలో మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు సిట్ విచారణకు హాజరయ్యారని, మాజీ సీఎం కేసీఆర్ కూడా చట్టానికి సహకరించాల్సిందేనని రాంచందర్‌రావు స్పష్టంచేశారు. విచారణ తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటవుతాయని ఆయన పేర్కొన్నారు.'పురపోరు'లో బీజేపీ అన్నింటా పోటీతెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 2996 వార్డులు, డివిజన్ల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వందశాతం పోటీకి నామినేషన్లు సమర్పించిందని రాంచందర్‌రావు చెప్పారు. అం దు కు సంబంధించి అభ్యర్థులకు బీ-ఫారమ్‌లు కూడా అందజేశామని పేర్కొన్నారు. గత ఎంపీ, ఎమ్మెల్సీ, సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీపై చూపిన విశ్వాసాన్ని గమనించి, ప్రతి స్థానంలో పోటీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ కుంభకోణాలతో ప్రజల నమ్మకానికి ద్రో హం చేస్తున్నాయని విమర్శించారు.

ముఖ్యంగా మున్సిపాలిటీస్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన లే అవుట్ రెగ్యులేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ద్వారా ప్రజలను ఇబ్బందులు పెట్టారన్నారు. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఎల్ఆర్ఎస్ ఫీ జును రద్దు చేస్తూ ఈ 15 రోజుల్లో రెగ్యులేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్‌తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. గతంలో చేసిన లూటీ పద్ధతినే కొనసాగిస్తోందని ఆరోపించారు. 20 లక్షల పైగా ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లు ఇంకా డిస్పోజ్ కాలేదన్నారు.రాష్ట్రంలో రో జురోజుకూ శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆధారపడి నడుస్తున్నాయని, డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షురాలు జయశ్రీ, ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్‌వీ సుభాష్, సీనియర్ నాయకులు ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పింఛన్లు అందించడం చంద్రబాబు ఘనత

**టిడిపి రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు.**



గాజువాక డెక్కన్ న్యూస్. గాజువాక నియోజకవర్గం 71వ వార్డు దుర్గానగర్,సుందరయ్యకోలని,శ్రీనగర్, శ్రీరామ్ నగర్, రెల్లి కొలనీలలో ఓల్డ్ ఏజ్ , విడోస్ మరియు వికలాంగులకు ఎన్టీఆర్ బరోసా పెన్షన్లు శనివారం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కాబట్టి ఒక్క రోజు ముందు గానే శనివారం జనవరి 31న పెన్షన్లు ఇచ్చే కార్యక్రమము సచివాలయం సిబ్బంది ద్వారా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ రేపు ఆదివారం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలకు, బ్యాంకులకు సెలవు అయినందున పెన్షన్ లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారని పెన్షన్లు విడోస్ మరియు ఓల్డ్ ఏజ్ వాళ్ళకి 4000 వేలు, వికలాంగులకు 6000 వేలు మరియు 10000 మంచానికే పరిమితమైన పూర్తి స్థాయి వికలాంగులకు 15000 వేలు పెన్షన్లు ఇవ్వడం దేశంలోనే ప్రదము స్థానములో ఉన్న కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారముతో బడుగు బలహీన వర్గాల వారికి చేయూత నివ్వడం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతకు నిదర్శనమని పప్పు రాజారావు అన్నారు.ఈ కార్యక్రమములో టీడీపీ వాణిజ్య విభాగ సెక్రటరీ కొరికిన చంద్రరావు, దుర్గానగర్ బూత్ కన్వీనర్ కొండా వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ నక్కా రాజారావు, దామిశెట్టి రమణ,బద్దేటి గోవింద్, సచివాలయ సిబ్బంది ఊరుకుటి గోవింద్,కుమార్ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కలియుగ దైవం ప్రసాదం పైనే అభాండాలు వేయడం అన్యాయం

**మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్**



ఎచ్చెర్ల, డెక్కన్ న్యూస్: కళియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపైనే అభాండాలు వేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. చంద్రబాబు కూటమినేతలు లడ్డూలో కలత్ ఉందని చెప్పడాన్ని నిరసిస్తూ శనివారం కొండపైన గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఎచ్చెర్ల వైసీపీ ఇంచార్జ్ గొర్లె కిరణ్ కుమార్ నేతృత్వం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్త హిందువుల ఆరాధ్య కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు బాధ్యత రాహిత్యంగా వైసీపీ హయాంలో ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందని ఆరోపించడంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కేసు సుమోటోగా స్వీకరించి సిబిఐ ఆధ్వర్యంలో సిట్ కమిటీ వేసి కల్తీ జరగలేదని నివేదిక ఇస్తే దాన్ని అంగీకరించకపోగా మళ్లీ రాజకీయాలు చేయడం హాస్యాస్పదమన్నారు. బాబు 80 ఏళ్ల వయసు లో దేవుని ప్రసాదం పై తప్పుడు ఆరోపణలు చేయడం అతని నీచ రాజకీయానికి పరాకాష్ట అని కిరణ్ మండిపడ్డారు. చంద్రబాబు కు నిజంగా దేవుని పట్ల భయం భక్తి ఉంటే స్వామి వారి భక్తులమనోభావాలు తో రాజకీయం చేయడు అని అన్నారు, లేని కల్తీ పై విజయవాడ దుర్గ మెట్లు కడిగిన ఓవర్ యాక్షన్ పవన్కళ్యాణ్ ఇప్పుడు చంద్రబాబు నోరు కడగాలని హితవు పలికారు , దేవుని పై భక్తి ఈ కూటమి నాయకులు కంటే మాకు ఎక్కువ ఉందని వీరి స్వార్థ రాజకీయాల కోసం హిందువుల మనోభావాలు పణంగా పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నాలుగు మండలాల ఎంపీపీ జడ్పీటీసీ లు మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగం అధ్యక్షులు సర్పంచ్ ఎంపీటీసీ లు వివిధ హోదాలలో గల వైసీపీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



## ల్యాండ్ మార్క్‌గా గద్దర్ కల్చరల్ సెంటర్

**ఆదివాసీల హక్కులను కాపాడుకోవాలి**
**రవీంద్ర భారతిలో ఘనంగా ప్రజా యుద్ధనౌక 78వ జయంతి వేడుకలు**




ముషీరాబాద్, : గద్దర్ సేవలు భావితరాలకు తెలిసే లా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అ డ్లూరి లక్ష్మణ్ అన్నారు. గద్దర్ కల్చరల్ సెంటర్‌ను ముఖ్యమంత్రితో మాట్లాడి హైద రాబాద్‌లో ఒక ల్యాండ్ మార్క్ గా నిలిచేలా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతి ఉత్సవాలు శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్స వాలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్, టీజేఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, మాజీ ఎంపీ మధుయాష్కీ, ప్రొఫెసర్లు హరగోపాల్, ఖాసీం, సంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ వెన్నెల, గద్దర్ తనయుడు సూర్యం తదితరులు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో అప్పులు చేసి, ఖాజానా ఖాళీ చేసిందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు ఉద్యోగాల భర్తీ చేస్తున్నా మన్నారు. ప్రజలు చెక్కిన శిల్పం గద్దర్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ అన్నారు. గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం మంచి గుర్తింపు ఇచ్చిందన్నారు. భవిష్యత్ తరాలు ఉద్యమం చేయడానికి గద్దర్ చరిత్ర స్ఫూర్తిని తెలిపారు13వ శతాబ్దంలో సమ్మక్క సారక్క విప్లవకారులు అని.. వాళ్లు పాలక వర్గాలపై పోరాటం చేసారని చెప్పారు. సీతక్కను సమ్మక్క సారలక్కల కోసం బ్రాండ్ అంబాసిడర్ గా ప్రకటించాలని, ఆదివాసీల హక్కులను కాపాడుకో వాలని ఆయన అన్నారు. తమలాంటి జీవితాలను ప్రభావితం చేసిన వ్యక్తి గద్దర్ అని ఎమ్మెల్సీ బండా ప్రకాష్ అన్నారప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కల్చర్, రీసెర్చ్ సెంటర్స్ కోసం 10 ఎకరాల స్థలం ఇవ్వాలని కోరారు. అంతకముందు కళాకారులు గద్దర్ ఆలపించిన పాటలను పాడి, ఆడి వీక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నర్సింహా రెడ్డి, ప్రొఫెసర్ శాంత సిన్హా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల, కళాకారులు నల్గొండ గద్దర్, సోమన్న , పృథ్వీ తదితరులు పాల్గొన్నారుప్రజా ప్రజా యుద్ధనౌక, తెలంగాణ పోరాట యోధుడు గద్దర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులుర్పించారు. అణిచివేతకు వ్యతిరేకంగా తన ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపర్చిన పోరాట వీరుడని సీఎం స్మరించుకున్నారు. సమా జంలో అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన గొంతుక గద్దర్ అని సీఎం కొనియాడారుగద్దర్ జయంతిని ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు ఆయన పేరుతో అవార్డును నెలకొల్పి ప్రతి ఏటా కవులు, కళాకారులకు, సినీ ప్ర ముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. గద్దర్ పాటలు, ఆలోచనలు, పోరాట స్ఫూర్తి ప్రజల మధ్య శాశ్వతంగా జీవిస్తాయని పేర్కొన్నారు.

# మనసున్న మనసార్!

**ఆదర్శంగా నిలుస్తున్న హిందీ మాస్టారు**

కల్వకుర్తి : నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన అహ్మదుద్దీన్ జహంగీర్ బీ దంపతులకు మన్సూర్ రెండో సంతానం. తాను నాలుగో తరగతి చదువుతున్న కాలంలో నాన్నను పోగొట్టుకున్నాడు. ఆ నాన్న అటెండర్ ఉద్యోగాన్ని తన అన్న అమినుద్దిన్‌కు ఇచ్చారు. చిన్నతనంలో తండ్రిని పోగొట్టుకున్న మన్సూర్ చదువు పట్ల ఆసక్తిని పెంచుకున్నాడు. వంగూరు మం డలం రంగాపూర్ గ్రామంలో స్కూల్ టాపర్ అయ్యాడుఇంటర్‌లో అమ్మను కూడా పోగొట్టుకున్న తాను రాత్రీ పగలూ కష్టపడి 2007లో పీజీ (ఉస్మానియా యూనివర్సిటీ)లో గోల్డ్ మెడల్ సాధించాడు. 2008 డీఎస్సీ ప్రిపేర్ అవుతున్న సమయంలో తన అన్నను కూడా పోగొట్టుకున్నాడు. దీంతో 1.50 మార్కుల తేడాతో మిస్ అయ్యాడు. అనంతరం కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్‌గా హిందీ విభాగంలో మెరి ట్ సాధించి మెదక్ జిల్లా చిన్న శంకరంపేట కళాశాలలో జేఎల్‌గా పనిచేశాడు. ఎనిమిది మంది విద్యార్థులు ఉన్న నా కళాశాలలో 80 మంది కి పైగా చేరే విధంగా నిత్యం కళాశాలకు వెళ్లి విద్య అందించారుమరో ప్రయత్నంలో 2012లో డీఎస్సీ సాధించాడు. చారగొండలో మొదటి పోస్టింగ్ తెలుగు పండిట్‌గా పనిచేశారు. అనంతరం 2017లోని టీఆర్టీ ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొదటి ర్యాంకు సాధించారు. అనంతరం 2021లో కల్వకుర్తి మండలం రఘుపతిపేట పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ పనిచేశారు. అనంతరం సాధారణ బదిలీల్లో భాగం గా 2024 జూన్ నుంచి మార్చాల పాఠశాలలో పనిచేస్తున్నారు. విద్యార్థులకు విద్యను అందించే క్రమంలో తన జీవిత సత్యాలను విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ అత్యంత నిరుపేద విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా మెరుగైన ఫలితాల కోసం తపిస్తున్నారు.ప్రతి రోజూ విద్యార్థుల ముఖాల్లో ఆత్మవిశ్వాసప్రతి రోజూ తరగతి ప్రారంభమయ్యే వేళ విద్యార్థుల ముఖాల్లో ఆత్మవిశ్వాసం వెలిగించడమే లక్ష్యంగా పుస్తకాల్లోని పాఠాలే కాకుండా, తన జీవిత అనుభవాలను కూడా విద్యార్థులతో పంచుకుంటూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. సాధారణంగా వార్షిక పరీక్షలంటే విద్యార్థుల్లో భయం, ఒత్తిడి సహజం అలాంటి వారికీ కూడా సులువుగా సమాధానాలు నేర్చుకునేలా ప్రత్యేక మెటీరియల్ తయారు చేసి అందిస్తూ ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నార

# గళమెత్తిన టీచర్లు



**ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ! - ఏఐజాక్టో ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్**
**తొలుత దేశవ్యాప్తంగా ఉమ్మడి సమస్యలపై పోరు**
**నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ)-2020ను ఉపసంహరించుకోవాలి**
**పాఠశాలల విలీనాన్ని, బడుల మూసివేతను నిలిపివేయాలి**
**బోధనేతర పనులను ఉపాధ్యాయులతో చేయించొద్దు**
**విద్యాశాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేసి, కనీస వేతనం అమలుచేయాలి**

హైదరాబాద్,: ఏండ్ల తరబడిగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను పరిష్కరిం చాలన్న ప్రధాన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలన్నీ పోరుబాటకు సిద్ధమయ్యాయి. దేశ్యాప్తంగా ఉన్న ఎస్‌టీఎఫ్ఐ, ఏఐఎస్‌టీఎఫ్, ఏఐపీటీఎఫ్, ఏఐఎఫ్ఈటీవో, ఏఐఎఫ్‌టీవో, ఏఐఎఫ్ఆర్‌టీఈ, ఏఐఎస్ఈసీ, ఏఐటీఏ తదితర ఉపాధ్యాయ సంఘాలు ఏకమై ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్(ఏఐజాక్టో)గా ఏర్పాటై కేంద్రంపై ఒత్తిడి తేనున్నాయి.ఏఐజాక్టోలో భాగమైఉన్న తెలంగాణ రాష్ట్రం నుంచి 35 ఉపాధ్యాయ సంఘాలు కూడా ఈనెల 5న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనబోతున్నాయి. అయితే దేశవ్యాప్తంగా ఉన్న ఉమ్మడి సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్‌చేస్తూ తొలుత ఈనెల 5న ఢిల్లీలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టి.. ఫిబ్రవరి 10 తర్వాత రాష్ట్రంలోని ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పాటై ఉద్యమం చేపట్టబోతున్నాయి. త్వరలోనే ఈ ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నాయి. అటు కేం ద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై ఐక్యఉద్యమంతో ఒత్తిడితీసుకొచ్చి తమ డిమాండ్‌లను సాధించుకునేలా పూర్తి కార్యాచరణను టీచర్ సంఘాలు చేపట్టనున్నాయి.గత కేసీఆర్ ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయ సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఆ ప్రభుత్వం రేపు మాపు అంటూ దాటవేస్తూ వచ్చిం ది. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను రోజులు, నెలల్లోనే పరిష్కరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ సమస్యలను పరిష్కరిస్తుంది కాదా అని ఉపాధ్యాయ సంఘాలు భావించాయి. అయిన రెండెళ్లు పూర్తియినా.. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్న తులు, మొదటి తేదీన వేతనాలు మినహా, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో తాత్సారం చేస్తోందని సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. అప్పుడొకటి ఇప్పుడొకటి రెండు డీఏలు ప్రకటించారు. ఇంకా నాలుగు డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయి. జనవరి నుంచి మరో డీఏ చేరడంతో మొత్తం ఐదు డీఏలు పేరు కుపోయాయి. పీఆర్సీ ఊసే లేదుఇక ముప్పు నెలలు గడుస్తున్నా పీఆర్సీ ఊసే లేదు. పీఆర్సీ అమలుచేయడం దేవుడెరుగు.. సిద్ధంగా ఉన్న పీఆర్సీ నివేదికను తీసుకునేందుకే ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రభుత్వం తీసుకుంటే.. ఇచ్చేందుకు పీఆర్సీ కమిటీ తన నివేదికను సిద్ధంగాచేసి ఉంచింది. దీన్ని అమలుచేయాలంటే ప్రభుత్వంపై అదనపు భారం ఎక్కడ పడుతుం దోనని.. తీసుకునేందుకు వెనుకడుగు వేస్తోందనే విమర్శలున్నాయి.వెంటనే నివేదిక తెప్పించుకుని టీచర్ సంఘాలతో చర్చించి మంచి ఫిట్‌మెంట్‌తో దానికి 01 2023 నుంచి అమలుచేయాలని ఉపాధ్యా య సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈహెచ్ఎస్ స్కీం అమలుకు గత కేసీఆర్ ప్రభుత్వంలోనే జీవో నెంబర్ 186ను జారీచేసి ట్రస్టు బోర్డును కూడా ఏర్పాటుచేశారు. ఉద్యోగులు, సర్కా రు వాటాను ఖరారుచేసి ఈ పథకాన్ని ఈ ప్రభుత్వం అమలు చేయడమే మిగిలి ఉం15 రోజుల్లో డీఏలు, నెలరోజుల్లో పెండింగ్ బిల్లులు, ఆరు నెలల్లో పీఆర్సీ, హెల్త్ కార్డులిస్తామని, సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలుచేస్తామని ఎన్నికలప్పుడు కాంగ్రెస్ హామీలిచ్చి విస్మరించిం దని ఆరోపణలున్నాయి. పెండింగ్ బిల్లులు మాత్రం నెలకు రూ.700 కోట్ల చొప్పున మూడునాలుగు దఫాలుగా మాత్రం ప్రభు త్వం విడుదల చేస్తోంఉద్యోగుల పెండింగ్ బిల్లులను మాత్రమే ప్రభుత్వం విడుదల చేస్తున్నదని, పెన్షనర్లకు రావాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను మాత్రం విడుదల చేయ దంలేదని బాధిత రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 317 జీవోతో బాధిత ఉ పాధ్యాయుల సమస్య పూర్తిగా సమసిపోలేదపర్యవేక్షణలేదు.జిల్లాల్లో పర్యవేక్షణ అధికారులే కరువయ్యారు. కొత్త జిల్లాలు, మండలాలకు డీఈవోలు, డిప్యూటీ ఈవో లు, ఎంఈవో పోస్టులే మంజూరుకాలేదు. ఈ పోస్టులు మంజూరుచేసి తర్వాత వీటిని భర్తీ చేయాల్సి ఉం టుంది. కొత్తగా ఏర్పడిన జిల్లాలు, మండలాలకు ఇతర శాఖలకు సంబంధించిన పోస్టులు మంజూరయ్యాయి. కానీ విద్యాశాఖలో మాత్రమే ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ముగ్గురు.. నలుగురు మినహా రెగ్యులర్ డీఈవోలు లేరఅంతా ఇన్‌ఛార్జీలే ఉన్నారు. హైదరాబాద్ మినహా ఎక్కడ కూడా డిప్యూటీ ఈవోలు లేరు. ఎంఈవోలు 12 మందే రెగ్యులర్ ఉన్నారు. మిగతా మండలాల్లో ఇన్‌చార్జులే పనిచేస్తున్నారు. అసలు పోస్టులే మంజూరు చేయలేదు. డీఈవో, ఎంఈవో పోస్టులను మంజూరు చేయాల్సిఉంది.కేంద్రం అప్పీలు లేదా చట్టం చేయరాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలతోపాటు దేశంలోని ప్రధాన ఏడు సంఘాలు ఏకమై ఢిల్లీలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం. పరీక్ష ద్వారా టీచర్ ఉద్యోగానికి ఎంపికైన మాకు మళ్లీ టెట్ అర్హత పరీక్ష పెట్టడమేంటి. అయినా మేం 20, 30 ఏళ్లుగా విధుల్లో ఉన్నాం. ఇప్పుడు టెట్ లేదని ఉద్యోగాల నుంచి తొలగించడమనేది చాలా అన్యాయం.వెంటనే కేంద్రం దీంట్లో జోక్యం చేసుకుని సుప్రీం ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాలి లేదా టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునిచ్చేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలి. దేశ ప్రధాని దృష్టికి ఈ అంశం వెళ్లేలా టీచర్లు పెద్ద సంఖ్యలో ఫిబ్రవరి 5న ఢిల్లీలో పాల్గొనాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా పీఆర్సీ నివేదికను తెప్పించుకుని మార్చిలోపు దాన్ని అమలు చేయాలి. ఇంకా ఐదు డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయి. వాటిని కూడా ఇవ్వాలి.టెట్ నుంచి టీచర్లకు మినహాయింపు ఇవ్వాలి. రానున్న వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తగిన నిధులు కేటాయించాలి. జూలై 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న నూతన వేతన సవరణ కమిషన్ నివేదికను వెంటనే తెప్పించుకోవాలి. గత పీఆర్సీ 18 ఇన్‌స్టాల్‌మెంట్‌లలో ఇప్పటి వరకు కేవలం మూడింటినే చెల్లించారు. ఇంకా 15 పెండింగ్‌లోనే ఉన్నాయి. రాష్ట్రంలో సరిపడా డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయలేదు. కొత్త జిల్లాలు, మండలాలకు పోస్టులను మంజూరు చేయాలి. టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వడంతోపాటు, పర్యవేక్షణ అధికారులు, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి. ఫిబ్రవరి 5న నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి. ఉపాధ్యాయులందరూ ఆ రోజు ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలి. అక్కడ జరిగే నిరసన కార్యక్రమంలో పలువురు పార్లమెంట్ సభ్యులు,

# నేడు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు

హైదరాబాద్, జనవరి 31: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ వేధింపులను నిరసిస్తూ ఆ పార్టీ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ విచారణకు సహకరిస్తానని ప్రకటించినా పాలకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తింది. కాంగ్రెస్ దుర్మార్గపు వైఖరిని ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మోటార్ సైకిల్ ర్యాలీ లు, ధర్నాలు, రాస్తారోలు, నల్లజెండాలతో ప్రదర్శనలు చేపట్టాలని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ సీనియర్ ముఖ్య నేతలు మధుసూదనాచారి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావుగౌడ్, ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, బాలమల్లు, కర్నె ప్రభాకర్, ఎం ఎల్ ఏ వివేక్, కృష్ణారావు తదితరులు మీడియా సమావేశంలో మాట్లాడారు. మా జీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్‌కు పూర్తిగా సహరిస్తానని ప్రకటించినా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పాంఒక మాజీ సీఎం అని కూడా చూడకుండా ఆయన గౌరవానికి భంగం కలిగేలా సిట్ అధికారులు వ్యవహరించిన తీరు దారుణమన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. పైశాచికంగా వ్యవహరిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను వేధిస్తోందని, రాజకీయ వేధింపుల్లో భాగంగా ఆయనను అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని మండి పడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, ఇప్పుడు సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గం, నీచమైన చర్య అని నేతలు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య యుతంగా నిరసనలకేసీఆర్‌పై కాంగ్రెస్ వైఖరిని ఖండిస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేపట్టాలని నేతలు పిలుపునిచ్చారు. నాయకులు, పార్టీ శేణులు తమ సొంత జిల్లాల్లోనే దిష్టిబొమ్మల దహనాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలతో ప్రభుత్వానికి నిరసన సెగ చూపించాలని కోరారు. పోలీసులతో ఘర్షణలకు తావివ్వకుండా ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని కోరారుఆయా సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బొమ్మెర రామమూర్తి, కడారి స్వామి యాదవ్ కార్పొరేటర్లు జగన్, సురేష్ రెడ్డి, సత్యనారాయణ, నాగరాజు యాదవ్, దేవర




మల్లప్ప, సుమిత్రానంద, మన్నె గోవర్ధన్‌రెడ్డి, అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ దూత్, కొమ్ము నరేందర్ తదితరులు పాల్గొన్నాంతెలంగాణను అవమానించినట్టే..తెలంగాణ ఉద్యమ సారథిగా, సాధకుడుగా, రెండు విడతల ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపించిన కేసీఆర్‌ను కేసులు, నోటీసుల పేరిట వేధింపులకు, కక్ష సాధింపులకు గురిచేయడం సరి కాదన్నారు. ఆయన్ను అవమానించటం అంటే తెలంగాణ నేలను అవమానించటమే అవుతందున్నారు.తెలంగాణ పర్యాటకమున్సిపల్ ఎన్నికల దృష్ట్యా విచారణ ప్రక్రియ వారం రోజులు వాయిదా వేయాలని కోరినప్పటికీ ప్రభుత్వం నిరాకరించడం వెనుక రాజకీయ కక్ష సాధింపు మాత్రమే ఉందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా తెలంగాణ ప్రజల సమస్యలపై, ఇచ్చిన హామీలపై, అవినీతి ఆరోపణలపై బీఆర్ఎస్ పోరా టం మరింత తీవ్రతరం చేస్తుందని నేతలు స్పష్టం చేశారు.

## కోఠి ఏటీఎంలో కాల్పులు

హైదరాబాద్, : హైదరాబాద్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నగరం నడిబొడ్డున, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువైన కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో తుపాకీ తూటాలు పేలాయి. సినిమా ఫక్కీలో జరిగిన ఈ కాల్పుల ఘటనతో స్థానికులు, వ్యాపారులు భయాందోళనకు గురయ్యారు. ఏటీఎంలో నగదు జమచేయడానికి వచ్చిన ఓ వ్యాపారిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు.. తుపాకీతో కాల్పులు జరిపి రూ. 6 లక్షల నగదుతో పరారయ్యారు. ఈ ఘటనలో బాధితుడి కాలికి తీవ్ర గాయమైందిసమాచారం అందుకున్న వెంటనే నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆదేశాల మేరకు క్లూస్ టీమ్స్, ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ వేగవంతం చేశాయి. పోలీసుల కథనం ప్రకా రం.. కేరళలోని కోజికోడ్‌కు చెందిన రిన్షాద్ నగరంలోని నాంపల్లి జనతా అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటూ రెడీమేడ్ పిల్లల దుస్తుల వ్యాపారం చేస్తున్నారు. దివాన్ దేవిడీలో హోల్‌సేల్ స్టాక్ కొనుగోలు నిమిత్తం జనవరి 7న ఆయన రూ. 6 లక్షల నగదుతో హైదరాబాద్ చేరుకున్నారుఅయితే అనుకున్న రేటుకు సరుకు దొరక్కపోవడం, కొను గోలు వాయిదాపడటంతో.. తన బంధువు మిష్బాన్ సలహా మేరకు ఆ నగదును తిరిగి తన బ్యాంకు ఖాతాలో జమచేయాలని రిన్షాద్ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తన స్నేహితుడు అమీర్‌కు చెందిన ద్విచక్ర వాహనంపై కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని ఎస్‌బీఐ ప్రధాన శాఖ ఏటీయం సెంటర్ వద్దకు చేరుకున్నారఆయన నగదు జమచేసే ప్రయ త్నంలో ఉండగా.. వెనుక నుంచి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అకస్మాత్తుగా లోపలికి చొరబడ్డారు

# అడుగడుగునా ట్రాఫిక్ జాం



**హనుమకొండ నుంచి మేడారానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణం 12 గంటలు**
**తాత్కాలిక బస్టాండ్‌లో పడిగాపులు**

మేడారం, మేడారం మహా జాతరలో ఈసారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, మహా జాతరకు ప్రపంచ ఖ్యాతి తెచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం 251 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారుఅయితే అందుకు భిన్నంగా భక్తులు తమకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని, ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోలేదని, హనుమకొండ నుంచి మేడారం ఆర్టీసీ బస్సులో వెళ్లడానికి 12 గంటలకు పైగా సమయం పట్టిందని, ప్రైవేటు వాహనాల్లో వెళ్లే వారికి పోలీసులు చుక్కలు చూపించారనే విమర్శలు అనేకం వినపడ్డాయి. భక్తులు విడిది చేసే ప్రాంతాలైన కన్నెపల్లి, ఊరట్టం, రెడ్డిగూడెం, చిలకలగుట్ట, గోనేపల్లి, వెంగళాపూర్, కొత్తూర్, కొంగలమడుగు ప్రాంతాల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్లు, స్నాన ఘట్టాలు, నీటి వసతి కల్పించలేదని విమర్శలు వెల్లువెత్తాయిగతంలో ఉన్న రోడ్లనే కాస్త మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని, ఫలితంగా ఈసారి కూడా జాతరలో వాహనాల రద్దీ కనుగుణంగా రోడ్లు విస్తరించకపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని భక్తులు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేశామని, భక్తులకు ఈసారి ఇలాంటి ఇబ్బందులు కలగాలని ప్రభుత్వం ప్రకటిస్తే ఎంతో సంతోషించామని, తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత గతం కంటే ఈసారి ట్రాఫిక్‌కు సమస్య తీవ్ర తీవ్రత అధికంగా ఉందని భక్తులు విమర్శించారుఆర్టీసీ బస్సులు, వీఐపీ, వీవీఐపీ వాహనాలకు పసర నుంచి తాడువాయి మీదుగా మేడారం వెళ్లడం, ఇదే మార్గంలో తిరుగు ప్రయాణం గతంలో జరిగేది. ఈసారి తాడ్వాయి. మధ్యలో ట్రాఫిక్ సమస్య తలెత్తి ఆర్టీసీ బస్సులను, వీఐపీ, వీవీఐపీల వాహనాలను తిరుగు ప్రయాణంలో మేడారం కొంగలమడుగు, చింతల్, పసర మీదుగా భూపాలపట్నం జాతీయ రహదారి మీదుగా మళ్లించారుఇక ప్రైవేటు వాహనాలను పూర్తిగా మేడారం నుంచి నార్లాపూర్ బయ్యక్కపేట్, భూపాలపల్లి మీదుగా మళ్లించారు. దీంతో భక్తులు మేడారం నుంమ్యస్థానాలను దూర భారం అయ్యింది. మేడారం జాతరకు పక్కనే ఉన్న పసర, గోవిందరావుపేట, చల్వాయి, ములుగు తదితర ప్రాంతాల భక్తులు భూపాలపల్లి మీదుగా తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడింది.ఆర్టీసీ బస్సుల్లో నరకమేడారం జాతరలో ఆర్టీసీ బస్సుల ద్వారా వచ్చిన ప్రయాణికులు తిరుగు ముఖం పట్టేందుకు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. డ్వాయి పసరా మధ్య రెండు రోజులపాటు తరచుగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో సులువుగా ఆర్టీసీ బస్సుల్లో మేడారం వచ్చి వనదేవతలను దర్శించుకుని వెళ్లే అవకాశం ఉందని వచ్చిన భక్తులు గం టల తరబడి బస్సుల్లోనే నిరీక్షించా ల్సిన పరిస్థితి నెలకొంమేడారం జాతరకు రోడ్డు, రవాణా కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించలేదని, దీనివల్ల తరచుగా ట్రాఫిక్ అంతరాయం కలిగిందని భక్తులు విమర్శించారు. కోట్ల రూపాయలు వెచ్చించి ఈసారి జాతరను మహా అద్భుతంగా తీర్చిదిద్దామని ప్రకటించిన ప్రభుత్వం 3 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేసిన అందుకు తగ్గట్టుగా మెరుగైన రవాణా వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేకపోయిందనే విమర్శలు వెల్లువెత్తాయిరూ.వందకు నీటి క్యానతాగునీటి ఇబ్బంది తీవ్రతరంగా మారడంతో భక్తులు వంద రూపాయలకు ఒక్క క్యాన్ వాటర్ కొనుక్కొని తాగాల్సి వచ్చింది. మాస్టర్ ప్లాన్ అంటే ఇదేనా అంటూ భక్తులు పలుచోట్ల తమ ఇబ్బందులను ఎత్తిచూపి ప్రభుత్వ తీరును విమర్శించారు. ప్రచారం ఎంతో ఘనంగా నిర్వహించారని, తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత కేవలం గద్దెల ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్ది, భక్తుల సౌకర్యాలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com